

ఆలయంలో హారతి తీసుకుంటున్న ఎంపీ అర్వింద్

## దేశ భద్రత కారణాలతో కాల్పుల విరమణ నిర్ణయం

- ఎంపీ ధర్మపురి అర్వింద్
- సైనికుల క్షేమం కోసం సారంగపూర్ ఆలయంలో ఎంపీ ప్రత్యేక పూజలు

సుభాష్‌నగర్, మే 11 (ఆంధ్రజ్యోతి): దేశ భద్రత తదితర కారణాలతో కేంద్రం ఉన్నతాధికారులు కాల్పుల విరమణ నిర్ణయం తీసుకున్నారని ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. ఆదివారం రూరల్ మండలం సారంగపూర్ ఆలయంలో 'మనం సైతం దేశం కోసం' కార్యక్రమంలో భాగంగా దేశ సైనికులు ఆరోగ్యంగా ఉండాలని యుద్ధంలో మృతి చెందిన సైనికుల ఆత్మకు శాంతిచేకూరాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్ మాట్లాడుతూ.. ఇరు దేశాల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించాలని కోరుతున్నామని అన్నారు. శాంతి అందరికి కావాలని అందుకే కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందన్నారు. కాల్పుల విరమణకు త్వరలో అన్ని వివరాలు బయటకు వస్తాయన్నారు. ఇప్పటికే పాకిస్తాన్ దేశం అంతర్గతంగా విభజించబడి ఉందన్నారు. కొంత మంది టెర్రరిస్టులకు మద్దతు ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి, పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు మోహన్‌రెడ్డి, నాగొళ్ల లక్ష్మీనారాయణ, మాజీ కార్పొరేటర్లు సుధీర్, మాస్టర్ శంకర్, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## త్రివిధ దళాల సైన్యానికి మనోధైర్యం ఇవ్వాలి

- దత్తాత్రేయునికి అర్బన్ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



దత్త ఆశ్రమంలో పండితుల ఆశీస్సులు అందుకుంటున్న ఎమ్మెల్యే

నిజామాబాద్ కల్చరల్, మే 11 (ఆంధ్రజ్యోతి): ఇండియా పాకిస్తాన్ మధ్య జరుగుతున్న యుద్ధంలో భారత్ త్రివిధ దళాల సైన్యానికి మనోధైర్యం ప్రసాదించాలని వేడుకుంటూ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మల్లారం వద్ద గల దత్త ఆశ్రమంలో దత్తాత్రేయునికి ఆదివారం ప్రత్యేక పూజలు జరిపారు. అర్చకులు, పండితులు వేదమంత్రాలతో ఎమ్మెల్యే దంపతులకు ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కశ్మీర్‌లోని పహల్‌గామ్ ఘటన తర్వాత ప్రతీ భారతీయుడిలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడాలని ప్రజలంతా కోరుకున్నట్లుగానే ఉగ్రవాదులపై కేంద్రం పోరాటం మొదలు పెట్టిందన్నారు. ఉగ్రవాదానికి మద్దతు ఇస్తూ పాకిస్తాన్ కాల్పుల విరమణ ఉల్లంఘించి మరిన్ని తప్పిదం చేసిందని అన్నారు. ప్రధానమంత్రి ఎప్పటి కప్పుడు సున్నితంగా పరిశీలిస్తూ తగిన నిర్ణయాలు తీసుకుంటున్నారని అన్నారు. ఆపరేషన్ సింధూర్ ఇంకా ముగిసిపోలేదని పాకిస్తాన్ చేసే సైనిక చర్యలకు భారత్ సైన్యం బుద్ధి చెబుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



# సహకరిస్తే సరి.. లేదంటే అధికారులపై బదిలీ వేటు!

- జిల్లాలో జోరుగా ఇసుక, మట్టి, మొరం తవ్వకాలు
- అడ్డుకుంటున్న అధికారులపై అధికార పార్టీ నేతల ఒత్తిళ్లు
- సహకరించని అధికారులపై బదిలీ వేటు
- ఒత్తిళ్లతో పనిచేయలేక లాంగ్‌లీవ్‌లు పెడుతున్న అధికారులు
- కొన్ని మండలాల పరిధిలో పనిచేసేందుకు జంకుతున్న తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎస్సైలు

నిజామాబాద్, మే 11 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో ఇసుక, మట్టి రవాణా.. అధికారుల బదిలీకి కారణం అవుతుంది. సహకరించని అధికారులకు నేతలు ఒత్తిడిలు పెంచుతున్నారు. వారిని ఇతర ప్రాంతాలకు బదిలీలు చేపిస్తున్నారు. దీంతో కొంత మంది అధికారులు తప్పనిసరి పరిస్థితుల్లో లాంగ్‌లీవ్‌లు పెట్టి వెళ్తున్నారు. ఇతర మార్గాల ద్వారా పైరవీలు చేసుకొని వేరే ప్రాంతానికి బదిలీపై వెళ్తున్నారు. కొన్ని నియోజకవర్గాల్లో అధికార పార్టీకి చెందిన నేతలు ఎవరికి వారే ఒత్తిళ్లు పెట్టడం వల్ల కిందిస్థాయి అధికారులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామస్థాయిలో మట్టి, మొరం, ఇసుక తవ్వకాలను పట్టించుకునే అధికారులు మాత్రం బదిలీపై వెళ్తున్నారు. కొన్ని మండలాల పరిధిలో పనిచేసేందుకు తహసీల్దార్లు, ఎస్సైలు, ఎంపీడీవోలతో పాటు ఇతర అధికారులు జంకుతున్నారు. ఆ మండలాలు, నియోజకవర్గ నేతలు ముందస్తుగా సహకరిస్తేనే ఆ ప్రాంతాలకు వెళ్తున్నారు. నిబంధనల మేరకు పనిచేసే వారికి మాత్రం అవకాశం ఉండటం లేదు. నేతలకు సహకరించే వారికి అనుకున్న ప్రాంతాల్లో అవకాశం కల్పిస్తున్నారు.

### అనుమతుల మాటున అక్రమ తవ్వకాలు

జిల్లాలో మట్టి, మొరం, ఇసుక తవ్వకాలు ఎక్కువగా జరుగుతు న్నాయి. అనుమతుల మాటున అక్రమంగా తవ్వుతూ తరలిస్తుండగా మరికొన్ని ప్రాంతాల్లో ఎలాంటి అనుమతులు లేకుండానే తవ్వకాలను చేస్తున్నారు. లారీలు, టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారు. భారీ వాహనాల ద్వారా కూడా మట్టి, మొరం తవ్వకాలు చేస్తూ ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తున్నారు. జిల్లాలో మంజీరా, పెద్దవాగు, కప్పలవాగుతో పాటు ఇతర వాగుల్లో ఇసుక తవ్వకాలు ఎక్కువగా కొనసాగుతున్నాయి. ఇందిరమ్మ ఇళ్లకు ఉచితంగానే ఇసుక అనుమతులు ఇస్తున్నారు. ఇతర అభివృద్ధి పనులకు తహసీల్దార్లు అనుమతులు మంజూరు చేస్తున్నారు. నిబంధనల ప్రకారం ఇసుక తవ్వకాలు చేయాలని ఆదేశాలు ఇస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో అక్రమంగా తవ్వకాలు జరిపితే వాహనాలను సీజ్ చేస్తున్నారు. మంజీరా వెంట జరిగే తవ్వకాలను ఆపాలని కల్దుర్కితో పాటు ఇతర గ్రామాల వారు ధర్నాలు చేస్తున్నారు. అక్రమ రవాణాను ఆపి వేయాలని కోరుతున్నారు. ఇసుక తవ్వకాల్లో సహకరించని చోట అధికారులు బదిలీ వేటుకు గురవుతున్నారు. ఈ మధ్యనే వేల్పూర్ తహసీల్దార్‌ను ఇతర మండలానికి బదిలీ చేశారు. అధికార పార్టీకి చెందిన ఇద్దరు నేతల మధ్యన ఇసుకకు సంబంధించిన వ్యవహారం ఆ తహసీల్దార్ బదిలీకి కారణమైంది. రెండు గ్రూపుల మధ్య ఉన్న ఒత్తిళ్లను తట్టుకొని ఇసుక అక్రమ రవాణాను చేయవద్దని కోరే క్రమంలో ఆయనను బదిలీ చేశారు. ఒక నేత ఉచితంగా రైతులకు ఇవ్వాలని కోరగా.. మరొక నేత డబ్బుల వసూళ్లకు తెర లేపడంతో ఈ బదిలీ జరిగింది. అక్కడి నేతలు కలెక్టర్‌తో పాటు ఇతర అధికారులకు ఫిర్యాదు చేయడంతో ఆ తహసీల్దార్‌ను బదిలీ చేశారు. నందిపేటకు చెందిన ఒక తహసీల్దార్ కూడా మట్టి వ్యవహారంలో లాంగ్‌లీవ్ పెట్టి వెళ్లారు. ఆ తహసీల్దార్‌పై తర్వాత చర్యలు చేపట్టినట్లు తెలిసింది. ఈ మండలం పరిధిలో మట్టి అక్రమంగా తరలింపు జరుగుతుండగా చర్యలు తీసుకోకపోవడం వల్ల ఆయనపై ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. వీరే కాకుండా బోధన్ సబ్ డివిజన్ పరిధిలో రెండు మూడు మండలాల్లో ముఖ్యంగా ఇసుక ఉన్న గ్రామాల పరిధిలో అక్రమ తవ్వకాలను నిరోధించే అధికారులు ఇతర ప్రాంతాలకు వెళ్తున్నారు. కొంత మంది నేతలు ఎక్కువ మొత్తంలో ఒత్తిడి చేయడం వల్ల వారు స్థానికంగా పనిచేయకుండా ఇతర జిల్లాలకు బదిలీపై వెళ్తున్నారు. రెవెన్యూ శాఖకు చెందిన ఉద్యోగులే కాకుండా కొన్ని మండలాల పరిధిలో పనిచేస్తున్న ఎస్సైలు, సీఐలు కూడా బదిలీవేటుకు గురయ్యారు. ఇసుక వ్యవహారంలో ఆరోపణలు వచ్చిన అధికారులతో పాటు సహకరించిన అధికారులు కూడా బదిలీకి గురయ్యారు. కొన్ని మండలాల పరిధిలోని సహకరించని ఎస్సైలను ఇతర మండలాలకు, జిల్లాలకు బదిలీ చేశారు. మండల స్థాయిలో కీలక బాధ్యతలను నిర్వహించే ఎంపీడీవోల పైన కూడా ఒత్తిడి బాగా పెరిగింది. కొన్ని మండలాల పరిధిలో పనిచేసేవారిని అక్కడి నేతలకు సహకరించని వారిని ఇతర ప్రాంతాలకు బదిలీ చేశారు. కిందిస్థాయి అధికారులకు ఇన్‌చార్జిగా బాధ్యతలను అప్పచెప్పారు. ఈ శాఖలే కాకుండా వ్యవసాయ, ఇంజనీరింగ్ శాఖల్లో కూడా ఒత్తిడి ఎక్కువగా పెరిగింది. అధికార పార్టీ నేతలు చిన్న పనులకు కూడా తమ వద్దకు పిలిపించుకోవడం పనులపై రివ్యూ చేయడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎమ్మెల్యేలు రివ్యూ చేస్తుండగా నేతలు కూడా పిలుస్తుండటంతో సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఒత్తిళ్ల నేపథ్యంలో కొంత మంది అధికారులు లౌక్యంగా వ్యవహరిస్తూ పనిచేస్తుండగా మరికొంత మంది మాత్రం లీవ్‌లు పెట్టి వెళ్తున్నారు. మండల స్థాయిలో పనిచేయడం అధికారులకు కత్తిమీద సాగులాగా మారిందని ఒక సంఘానికి చెందిన నేతలు తెలిపారు. నేతలు చెప్పిన పనులు నిబంధనల మేరకు ఉంటే పర్వాలేదని నిబంధనలు దాటి చేయాల్సి వస్తేనే ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు తెలిపారు. ఉద్యోగులు తప్పనిసరి పరిస్థితుల్లో ఎక్కడైనా పనిచేయవల్సిందేనని వారు తెలిపారు. సమన్వయంతో నిబంధనల మేరకు చేయాలంటే ఏ ఇబ్బందులు ఉండవని తెలిపారు.

## వలకు చిక్కిన 34 కిలోల చేప



భారీ చేపను చూపుతున్న మత్స్యకారుడు భరత్

డొంకేశ్వర్, మే11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చిన్నయానం గ్రామానికి చెందిన భరత్ అనే మత్స్యకారుడు రోజు మాదిరిగానే ఆదివారం ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్‌లో చేపల వేటకు వెళ్లాడు. ఈ క్రమంలో 34 కిలోల బొచ్చె రకానికి చెందిన భారీ చేప వలకు చిక్కింది. దీంతో చేపను వ్యాపారులకు విక్రయించాడు. ఇంత భారీ చేప వలకు చిక్కడం ఇదే మొదటిసారి అని మత్స్యకారుడు భరత్ సంతోషం వ్యక్తం చేశారు.

## వీడీసీల దౌర్జన్యాలపై న్యాయపోరాటం చేస్తాం



జక్రాన్‌పల్లిలో మాట్లాడుతున్న పొన్నం దేవరాజ్‌గౌడ్

జక్రాన్‌పల్లి, మే11 (ఆంధ్రజ్యోతి): వీడీసీల దౌర్జన్యాలపై న్యాయపోరాటం చేస్తామని ఐఎల్‌పీఏ రాష్ట్ర అధ్యక్షుడు పొన్నం దేవరాజ్‌గౌడ్ అన్నారు. జక్రాన్‌పల్లిలో ఆదివారం నిజనిర్ధారణ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధి కమిటీల పేరుతో దౌర్జన్యాలకు పాల్పడుతున్నారన్నారు. జక్రాన్‌పల్లి మండలంలో గతంలో పలు కులాలవారిని సాంఘిక బహిష్కరణ చేసి వేధించారని ఇది వీడీసీల పెత్తనానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో బృందం నాయకులు శ్యాంసన్, కృష్ణారెడ్డి, నరేందర్, ఆంజనేయులు గౌడ్, రాజారాం, సుమలత, సురేష్, వీడీసీ వెంకటేశ్ ప్రసాద్, భారతీయ విద్యార్థి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బట్టు శ్రీధర్, ప్రధాన కార్యదర్శి రాజేశ్‌రక్షక్ తదితరులు పాల్గొన్నారు.

పశువుల దాహార్తి తీరేదెలా..!? 7
● గ్రామాల్లో వృథాగా మారిన నీటి తొట్టీలు

వేగంగా భూ భారతి దరఖాస్తుల సర్వే 7

ప్రారంభానికి నోచుకోని పల్లె దవాఖాన 7

## ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువవికాసం పథకాల్లో కాంగ్రెస్ నేతల డబ్బుల వసూళ్లు

- ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి



మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి

సుభాష్‌నగర్, మే 11 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్‌యువ వికాసం పథకాల్లో కాంగ్రెస్ నేతలు డబ్బులు వసూలు చేస్తున్నారని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి ఆరోపించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జీవో-7 ప్రకారం లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. గ్రామసభల్లో తీర్మానం చేసిన తర్వాతనే లబ్ధిదారులను ఎంపిక చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తానని చెప్పి 17 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఒక్క ఇళ్లను కూడా కట్టలేదన్నారు. కాంగ్రెస్ నాయకులు ఒక్కో లబ్ధిదారుని వద్ద రూ.50వేలు తీసుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు ఎవరి పేరు చెబితే వారిని లబ్ధిదారుల లిస్ట్‌లో చేరుస్తున్నారని అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు లబ్ధిదారుల ఎంపికపై ఒక్క గ్రామసభ కూడా పెట్టలేదన్నారు. ఎంపికలు మొత్తం కాంగ్రెస్ నాయకుల ఇళ్లలోనే జరుగుతున్నాయని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో అవకతవకలు జరిగితే దరఖాస్తుదారులతో కలిసి బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ నాయకులు తయారు చేసిన ఎంపికలను గ్రామాల్లో వ్యతిరేకించాలని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం కాంగ్రెస్ నాయకుల జేబులు నింపడానికే పెట్టారని అన్నారు. మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ కుమార్ కాంగ్రెస్ నాయకులకే పథకాలు ఇవ్వాలని బహిరంగ సభలో మాట్లాడారని అన్నారు. అనిల్‌పై ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. పథకాల అమలు కోసం కాంగ్రెస్ సొంత డబ్బు ఖర్చు చేయడం లేదని ఇది ప్రజల సొమ్ము అని అన్నారు. లబ్ధిదారుల ఎంపికలో అధికారులు కాంగ్రెస్ నాయకులు చెప్పింది చేస్తే తర్వాత కోర్టుకు లాగుతామని హెచ్చరించారు. జిల్లాలో వడ్ల కొనుగోలు ప్రక్రియ మందకొడిగా సాగుతుందన్నారు. సన్నవడ్లను రైస్‌మిల్లర్లు తీసుకోవడం లేదన్నారు. మొత్తం జిల్లాలో 14లక్షల మెట్రిక్ టన్నుల వరి పండితే కొనుగోలు కేంద్రాలకు 9లక్షల మెట్రిక్ టన్నులు వచ్చాయని అన్నారు. ఇందులో 7లక్షల 50వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు కేంద్రాల్లో తూకం అయ్యాయని అన్నారు. లక్షా 50వేల మెట్రిక్ టన్నులు ఇంకా కల్లాల్లోనే ఉన్నాయన్నారు. వడగండ్ల వానల వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. జిల్లా యంత్రాంగం వెంటనే వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. 45 రోజులు అవుతున్నా ఇప్పటి వరకు వరి ధాన్యం కొనుగోలు చేయలేదన్నారు. ఇస్తానన్న బోనస్ సైతం ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వడ్ల కొనుగోలు ఆలస్యం అవుతుందని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేసినప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటి వరకు సమీక్ష నిర్వహించలేదన్నారు. రైతుల మీదకంటే అందాల పోటీ మీదనే శ్రద్ధ ఎక్కువగా ఉందన్నారు. వెంటనే వడ్లను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్, మాజీ నుడా చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సూదం రవిచందర్, సత్యప్రకాశ్, నవీద్ ఎక్బాల్, తదితరులు పాల్గొన్నారు.



మంత్రి శ్రీధర్‌బాబుకు వినతిపత్రం అందజేస్తున్న ట్రస్మా ప్రతినిధులు

# బకాయిల భారం.. విద్యార్థులకు శాపం!

- బకాయిలు రాక ఉన్నత చదువులకు దూరమవుతున్న విద్యార్థులు
- బెస్ట్ అవైలబుల్ పథకానికి బకాయిల భారం
- జిల్లాలో పేరుకుపోయిన బకాయిలు
- పదో తరగతి పూర్తయిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వని ప్రైవేటు పాఠశాలలు

నిజామాబాద్ అర్బన్, మే 11 (ఆంధ్రజ్యోతి): పేద ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో ఇతర విద్యార్థులతో సమానంగా విద్యను అందించేందుకు రూపొందించిన బెస్ట్ అవైలబుల్ పథకం బకాయిల భారంతో విద్యార్థులకు శాపంగా మారింది. పదో తరగతి పూర్తయి ఇంటర్, ఇతర ఉన్నత చదువులు చదివేందుకు ఈ స్కీమ్ ద్వారా చదివిన విద్యార్థులు ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలలకు బకాయిలు చెల్లించకపోవడంతో వారు విద్యార్థుల టీసీ, మార్క్స్ మెమోలు, బోనాఫైడ్‌లు ఇవ్వడం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.130కోట్లకు పైగా బిల్లులు బకాయిలు ఉండగా జిల్లాలో సుమారుగా రూ.25కోట్ల వరకు బకాయిలు ప్రభుత్వం నుంచి రావాల్సి ఉంది. ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ప్రభుత్వం బకాయిలను విడుదల చేస్తామని చెప్పినప్పటికీ బకాయిలు విడుదల చేయకపోవడంతో ప్రైవేటు పాఠశాలలు అప్పుల ఊబిలో కూరుకుపోయాయి. గత రెండేళ్లుగా ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాకపోవడంతో ప్రైవేటు పాఠశాలల యజమానులు అప్పులు చేసి పాఠశాలలను నిర్వహిస్తున్నారు. గత విద్యా సంవత్సరమే ఈ పథకం కింద విద్యార్థులకు చదువు చెప్పడం తమ వల్ల కాదని ప్రైవేటు యాజమాన్యాలు ప్రభుత్వానికి, విద్యార్థుల తల్లిదండ్రులకు తెగేసి చెప్పినప్పటికీ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని చదువును మధ్యలో మార్చడం వల్ల ఇబ్బందులు వస్తాయని గత విద్యాసంవత్సరం ఈ పథకాన్ని కొనసాగించారు. జిల్లాలో కొన్ని పాఠశాలలు విద్యార్థులను పాఠశాలలోనికి రానివ్వని ఘటనలు జరిగాయి. విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన కార్యక్రమాలు చేసిన ఘటనలు ఉన్నాయి. ప్రైవేటు పాఠశాలల్లో ప్రతీ సంవత్సరం ఓ విద్యార్థికి డేస్ స్కాలర్ అయితే 28వేలు, హాస్టల్ విద్యార్థి అయితే 42వేల చొప్పున ప్రభుత్వం ఈ పథకం కోసం చెల్లిస్తుంది. విద్యతో పాటు వసతి, దుస్తులు, పుస్తకాలు విద్యార్థులకు అందించాల్సి ఉంటుంది. ప్రభుత్వం ఇచ్చే డబ్బులు సరిపోక పోయిన పేదలకు ఉచిత విద్యను అందించాలనే లక్ష్యంతో రూపొందించిన ఈ పథకానికి ప్రైవేటు పాఠశాలలు సహకరిస్తున్నా ప్రభుత్వం మాత్రం నిధుల విడుదలలో జాప్యం చేస్తుంది. ఇప్పుడు పదో తరగతి పూర్తయిన విద్యార్థులు ఇంటర్, ఇతర ఉన్నత చదువుల కోసం సర్టిఫికెట్లు తప్పనిసరిగా అవసరం కావడంతో వారు పాఠశాలల వద్దకు సర్టిఫికెట్ల కోసం వెళితే ఫీజులు చెల్లించాలని ప్రైవేటు యాజమాన్యాలు విద్యార్థులను ఒత్తిడి చేస్తున్నాయి. దీంతో ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోతే సొంత డబ్బులు చెల్లించాల్సిన పరిస్థితి పేద విద్యార్థుల కుటుంబాలపై పడుతుంది.

### జిల్లాలో ఇదీ పరిస్థితి..

జిల్లాలో ఎస్సీ వెల్ఫేర్ కింద 8 పాఠశాలలు, ట్రైబల్ వెల్ఫేర్ కింద 6 పాఠశాలలను ఈ పథకం కింద ఎంపిక చేశారు. సుమారు 1500 మంది విద్యార్థులు జిల్లాలో బెస్ట్ అవైలబుల్ పథకం కింద విద్యను అభ్యసిస్తున్నారు. గత రెండేళ్లుగా జిల్లాలోని మొత్తం 14 పాఠశాలలకు సుమారు 25 కోట్లకు పైనే బకాయిలు చెల్లించాల్సి ఉంది. అద్దె భవనాల్లో కొనసాగుతున్న ప్రైవేటు పాఠశాలలు, ఇతర ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు విడుదల కాక అప్పులు చేసి పాఠశాలలను నిర్వహిస్తున్నారు. బంగారం తాకట్టు పెట్టి మరీ పాఠశాలలను నిర్వహిస్తూ ఇబ్బందులు పడుతున్నారు. గత రెండేళ్లుగా ప్రభుత్వం బకాయిలను విడుదల చేయకపోవడంతో తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ప్రైవేటు పాఠశాలలు ఎదుర్కొంటున్నారు. ఇటీవల డిగ్రీ కళాశాలలు సైతం పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయంబర్స్‌మెంట్ విడుదల చేయాలని కోరుతూ తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో ప్రాక్టికల్ పరీక్షలను బహిష్కరించారు. బెస్ట్ అవైలబుల్ పథకం కింద గత ఎన్నికలకు ముందు ప్రైవేటు పాఠశాలలకు ట్రెజరీ ద్వారా టోకెన్‌లు ఇచ్చినప్పటికీ వాటికి సంబంధించిన బిల్లులు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి. ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ప్రైవేటు పాఠశాలలో పనిచేస్తున్న టీచర్ల ఓట్ల కోసం ప్రభుత్వం బకాయిలను విడుదల చేస్తామని చెప్పినప్పటికీ ఆచరణలో మాత్రం సాధ్యం కాలేదు.

మిగతా 8వ పేజీలో...

## అక్రమంగా తరలిస్తున్న 29క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న వాహనం

నవీపేట,మే11(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కమలాపూర్ రోడ్డు మూల మలుపు వద్ద శనివారం సాయంత్రం అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనాన్ని పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగిందని ఎస్ఐ వినయ్ తెలిపారు. సుమారు 29క్వింటాళ్ల సన్నబియ్యంను సంచులలో నింపి నిజామాబాద్ నుంచి మహరాష్ట్రలోని ధర్మాబాద్‌కు అశోక్ లైలాండ్ వాహనంలో తరలిస్తుండగా సంబంధిత వాహనాన్ని పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగిందని ఎస్ఐ పేర్కొన్నారు. సివిల్ సప్లై ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ మహేష్ కుమార్ ఫిర్యాదు మేరకు నిజామాబాద్‌కు చెందిన వాహన డ్రైవర్ సోఫియన్, యాజమాని షేక్ ఖయ్యుంలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## విగ్రహ ప్రతిష్ఠాపనమహోత్సవానికి ముస్లింలకు ఆహ్వానం

ఆర్మూర్ రూరల్, మే 11(ఆంధ్రజ్యోతి): నందిపేట్‌లో నూతనంగా నిర్మించిన రామాలయంలో ఈనెల 14వ తేదీ నుంచి నిర్వహించనున్నా విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి రావాలని కోరుతూ ఆలయ కమిటి సభ్యులు ఆదివారం ముస్లీం కమిటీ సభ్యులకు ఆహ్వాన పత్రిక అందజేశారు. కులమతాలకు అతీతంగా అందరూ హాజరై మత సామరస్యాన్ని చాటాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రామాలయ కమిటి సభ్యులు సాగర్, రాజు, రమణారెడ్డి, నారాయణ, ముస్లీం కమిటి అధ్యక్షుడు అహ్మద్ ఖాన్, ముస్లీం కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన వినయ్‌రెడ్డి

ఆర్మూర్‌టౌన్, మే11 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జక్రాన్‌పల్లికి చెందిన జగడం నారాయణకు అత్యవసర నిమిత్తం బి నెగిటివ్ రక్తం అవసరం కాగా ఆదివారం ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వినయ్‌రెడ్డి రక్తదానం చేశారు. ఆపదలో ఉన్నవారికి కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేయడంలో ముందుండాలని వినయ్‌రెడ్డి కోరారు.

## నేడు అంక్సాపూర్ దత్తాశ్రమంలో దత్తామహాయాగం

వేల్పూర్, మే11(ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలం అంక్సాపూర్ గ్రామం దత్తాశ్ర మంలోని పాదరసలింగ దేవాలయంలో సోమవారం 48వ వారికోత్సవం సందర్భంగా దత్తామహాయాగం నిర్వహించనున్నాట్లు ఆశ్రమ నిర్వాహకులు జగన్‌మహారాజ్ తెలిపారు.ఈ యాగానికి భక్తులందరూ అధిక సంఖ్యలో తరలివచ్చి దత్తగురు కృపకు పాత్రులు కావాలన్నారు.

## పెగడాపల్లిలో బోనాల పండుగ

బోధన్‌రూరల్,మే11(ఆంధ్రజ్యోతి): బోధన్ మండలంలోని పెగడాపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి అమ్మవారికి ముదిరాజ్ కుల సంఘం తరపున బోనాల పండుగ నిర్వహించారు. డప్పువాయిద్యాలతో బోనాలతో అమ్మవారి ఆలయానికి మహిళలు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు లక్ష్మణ్, మద్ది ఒడ్డెన్న, గంగాధర్, ముత్యాల సాయిలు, సుదర్శన్, గంగాధర్, దూపల్లి రవిలతో మహిళలు తదితరులఉ పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

డొంకేశ్వర్, మే11 (ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం మండలంలోని సిర్పూర్,డొంకేశ్వర్‌గ్రామాలలోధాన్యం కొనుగోలు కేంద్రాల ను ఎమ్మెల్యేసుదర్శన్‌రెడ్డి పరిశీలించారు. రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.నల్లమట్టిని తరలిస్తున్న టిప్పర్లను ఆపిరైతులను తక్కువ ధరకే మట్టిని అమ్మాలని వాటి యజమానులకు సూచించారు. నల్లమట్టిని తరలిస్తున్న సమయంలో టిప్పర్‌పై భాగంనుంచి రోడ్డుపై పడకుండా పంటపొలాలకు తరలించాలన్నారు.ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు భూమేష్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ భరత్‌రెడ్డి, నర్సయ్య, గోపి, ఆనందం, ప్రతీప్‌రెడ్డి, రాజన్న ఉన్నారు.

## ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని విజయవంతం చేయాలి

బోధన్‌రూరల్,మే11(ఆంధ్రజ్యోతి): ఎంఐఎం బోధన్ పట్టణ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని ఈ నెల 13వ తేదిన రాకాసిపేటలో నిర్వహిస్తున్నట్లు నూతనంగా ఎన్నికైన ఎంఐఎం పట్టణ అధ్యక్షులు మీర్ ఇలియాస్ అలీ అన్నారు. ఆదివారం పట్టణంలోని రెంజల్ బేస్ ప్రాంతంలో తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని రాకాసిపేటలోని ఫంక్షన్ హాల్‌లో ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ, మలక్‌పేట్ ఎమ్మెల్యే బలాల ఆదేశాల మేరకు నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఐఎం పార్టీ జిల్లా అధ్యక్షులు ఫయాజ్ హైమద్‌తో పాటు పలువురు ఎంఐఎం ప్రతినిధులు విచ్చేస్తున్నారు. కావున పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. పట్టణంలోని జలాల్ బుకారి దర్గాలో చాదర్‌ను సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి హైమద్ బిన్ మొసిన్, కోశాధికారి హబీబ్ ఖాన్, ఖదీర్, హైమద్, అబ్దుల్ అల్తాఫ్, సమీర్, హుస్సేన్, ఎంఐఎం నాయకులు పాల్గొన్నారు.

## చిన్ననాటి మిత్రునికి ఆర్థిక సాయం

రాజంపేట,మే 11(ఆంధ్రజ్యోతి):రాజంపేట మండలంలోని శివాయిపల్లి గ్రామానికి చెందిన పుట్టకోకుల స్వామి గత కొన్నిరోజుల క్రితం ప్రమాదంలో గాయపడ్డాడు. ఈ విషయం తెలుసుకున్న 2005-06 పదోతరగతి బ్యాచ్‌కు చెందిన చిన్ననాటి మిత్రులు రూ.43వేల ఆర్థికసాయంను అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ మిత్రుడి కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం చేశామని తెలిపారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

ఆర్మూర్‌రూరల్, మే 11(ఆంధ్రజ్యోతి):మండలం చిరాజ్ పల్లి శివారులోని తోట గణేష్ వ్యవసాయ భూమిలో సుమారు 40 సంవత్సరాల మగ వ్యక్తి మృతదేహం లభించిందని ఎస్సై చిరంజీవి తెలిపారు. బహుష ఎండ దెబ్బవల్ల చనిపోయి ఉండవచ్చని పోలీసులు భావిస్తు న్నారు. మృతుడు బ్లూ కలర్ జీన్‌ప్యాంటు, కాఫీ కలర్ టీషర్ట్ ధరించి ఉ న్నాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలమన్నారు. మృతుడికి సంబందించిన వారు 8712659861, 8712659859 సెల్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

కోటగిరి,మే11(ఆంధ్రజ్యోతి): పొతంగల్ మండలంలోని కొడిచర్ల శివారులో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను ఆదివారం ఎస్ఐ సునీల్ పట్టుకున్నారు. ఇసుక అక్రమ రవాణా కొనసాగుతుందని వచ్చిన ఫిర్యాదు మేరకు ట్రాక్టర్‌ను పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించామని ఎస్ఐ తెలిపారు. అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## రుద్రూరులో ఉచిత వైద్య శిబిరం

కోటగిరి,మే11(ఆంధ్రజ్యోతి): రుద్రూరు మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదివారం లలిత హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. బీపీ, షుగర్స్ తదితర వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు తరుణ్ కుమార్ రెడ్డి, సిబ్బంది ప్రభాకర్, శిరీషా, అరవింద్, బాలకృష్ణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు


కల్యాణాన్ని నిర్వహిస్తున్న మహరాజ్

బోధన్‌రూరల్,మే11(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని బస్వతారక్ నగర్‌లో గల శ్రీ కోట మైసమ్మ సహిత లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో వైశాఖ మాసం స్వాతి నక్షత్రం నందు లోక కల్యాణార్థం స్వామి వారి జన్మోత్సవం, కల్యాణ మహోత్సవం కార్యక్రమాన్ని వేద పండితులు ప్రవీణ్ మహరాజ్, రోహిత్ శర్మ మంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్లారం గుట్ట పిట్ల కృష్ణ మహరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తిమార్గంలో నడవాలన్నారు. భక్తిమార్గాన్ని అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పసులోటి సంధ్యలక్ష్మి గోపికిషన్, లోకేష్ రుక్మిణి, కొనేటి కృష్ణ, జనార్ధన్, భీంరావు, కుమార్, రాజేశ్వర్, కిషోర్ పాల్గొన్నారు.

**కమ్మర్‌పల్లి:**మండల కేంద్రలో కొలువుదీరిన శ్రీలక్ష్మీనారసింహస్వామి కల్యాణోత్సవం ఆదివారం వేదమంత్రోత్చరణలమద్య భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కల్యాణోత్సవా కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు శివశర్మ వేదమంత్రాలమధ్య ఘనంగా జరిపించారు. కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రామస్వామి, నూకల బుచ్చిమల్లయ్య గ్రామానికి చెందిన పలువురు దంపతులు, కమిటి సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**నవీపేట:** మండలంలోని జన్నేపల్లిలో ఆదివారం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకం, పల్లకి సేవ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చామంతి రాజు, శివకుమార్, చారి, దామోదర్, శంకర్, శ్రీనివాస్ తదితరులున్నారు.

**మోస్రా:** మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో స్వామి వారి జయంతి, కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలను 3వ తేది శనివారం నాడు ప్రారంభించగా ప్రతి రోజు ప్రత్యేక పూజలు, ఆరాధన, పుణ్యవచనం, ఉత్సవ మూర్తులకు జలాధివాసం, ధాన్యాధివాసం, ఉత్సవ మూర్తులకు ఫలాదివాసం, శయ్యాదివాసం, హోమము తొమ్మిది రోజుల పాటు స్వామివారికి అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు, సభ్యులు, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు లింగారెడ్డి, సభ్యులు, గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

**● శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కల్యాణంలో మాజీ ఎమ్మెల్యే**

మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కల్యాణ మహోత్సవం ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కల్యాణ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గం బాధ్యులు ఏనుగు రవీందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**జక్రాన్‌పల్లి:** మండలంలో ఆదివారం శ్రీలక్ష్మీనిర్సింహాస్వామి జయంతి ఉత్సవాలను భక్తులు, ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని జక్రాన్‌పల్లి, మునిపల్లి, కొలిప్యాక్, తొర్లికొండ, బ్రహ్మణ్‌పల్లి, మనోహరాబాద్, కలిగోట్ గ్రామాలలో గల లక్ష్మీనర్సింహాస్వామి ఆలయాలలో భక్తులు, ప్రజలు ప్రత్యేక పూజలు చేసి మొక్కుల తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో బీజేపీ అన్ని స్థానాలను కైవసం చేసుకుంటుంది


నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న దృశ్యం

బోధన్ రూరల్, మే11(ఆంధ్రజ్యోతి): వచ్చే సంస్థగత ఎన్నికలతో పాటు మున్సిపల్ ఎన్నికలలో సైతం బీజేపీ తమ సత్తా చాటుతుందని, అన్ని స్థానాలను కైవసం చేసుకుంటుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి అన్నారు. ఆదివారం బీజేపీ కార్యాలయంలో నూతన కార్యవర్గాన్ని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంత మోడీ వైపు చూస్తున్నారని వచ్చే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలను కైవసం చేసుకుంటామన్నారు. బోధన్ మున్సిపాలిటీ ఎన్నికలలో ప్రత్యేక ప్రణాళిక రూపొందించి బోధన్ మున్సిపల్ చైర్మన్ సీటును కైవసం చేసుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పసులోటి గోపి కిషన్, సిర్ప సుదర్శన్, రావుబా గంగాధర్, ఇంద్రకరణ్ తదితరులు పాల్గొన్నారు.

## గాలివానలకు తడిసిన వరి ధాన్యం


మెండోరల భారీ గాలివర్షాలకు తడసిన ధాన్యం సంచులు

మెండోర, మే 11(ఆంధ్రజ్యోతి): రైతులు పండించిన వరిధాన్యం శనివారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు తడిసిముద్దాయ్యాయి. మెండోర మండలంలోని కోడిచర్ల, సావెల్, వెల్కటూర్ గ్రామాలలో ఈదురు గాలులకు మామిడి కాయలు నేలరాలాయి. వర్షాలకు ధాన్యం బస్తాలు తడవంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. పదిరోజులుగా కల్లంలోనే ధాన్యం సంచులు ఉన్నాయని అధికారులు స్పందించి ధాన్యం బస్తాలను రైస్‌మిల్లులకు తరలించాలని రైతులు కోరారు.

# కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలి

ఎడపల్లి,మే11(ఆంధ్రజ్యోతి): ఎడపల్లి మండలంలోని నెహ్రూనగర్ గ్రామలంలోని జానకంపేట గ్రామ శివారులోగల ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమించుకుని అక్రమ లే అవుట్ ఏర్పాటు చేస్తున్నారని వెంటనే అక్రమ లే అవుట్‌ను నిలుపుదల చేసి అక్రమ లే అవుట్‌ను ఏర్పాటు చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ నెహ్రూనగర్ గ్రామానికి చెందిన అక్బర్ హుస్సేన్ ఆరోపించారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎడపల్లి మండలంలోని జానకంపేట గ్రామ శివారులోని సర్వేనంబరు 484/4/ఏ సబ్ డివిజన్ పరిధిలో 1.03 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, అట్టి ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు ఆక్రమించుకుని అందులో దర్జాగా లే అవుట్ చేస్తూ అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని, ఇట్టి సర్వే నంబరులో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని గతంలో హై కోర్టు స్టేటస్ కో అదేశాలు జారీ చేసిందన్నారు. అట్టి హైకోర్టు ఆదేశాలను దిక్కరిస్తూ అక్రమ లే అవుట్‌లు

**● హై కోర్టు ఆదేశాలు భే ఖాతరు చేస్తూ నిర్మాణాలు**

చేస్తూ అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ భూమిని ఇతరులు కబ్జా చేస్తూ అక్రమ నిర్మానాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని గతంలో మండల తహసీల్దార్, బోధన్ సబ్ కలెక్టర్, డీపీఓ, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదులు చేసినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంతో యదేచ్ఛగా నిర్మాణాలు చేపడుతన్నారని అన్నారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నారని ఫిర్యాదు చేసినా అధికారులు చర్యలు తీసుకోవడంలో వెనుకడుగు వేయడం వెనుక మతలబు ఏమిటో అర్థం కావడం లేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కబ్జాకు గురైన భూమిని స్వాధీనం చేసుకుని, కబ్జా చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని, లేని యెడల మానవ హక్కుల సంఘాన్ని ఆశ్రయిస్తానని అక్బర్ హుస్సేన్ తెలిపారు.

## బాల్కొండలో సమ్మర్‌క్యాంపులో విద్యార్థులకు శిక్షణ

బాల్కొండ, మే 11(ఆంధ్రజ్యోతి): బాల్కొండ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న సమ్మర్‌క్యాంపుల బాగంగా ఆదివారం విద్యార్థులకు కంప్యూటర్ ఎడ్యుకేషన్, యోగా, ధ్యానం, ప్రాణాయామం తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. రెండవ రోజు సుమారు 94 మంది విద్యార్థులు శిబిరానికి హాజరైనట్లు ఎంఈవో బట్టు రాజేశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షకులు అశోక్, రాజేందర్, శ్రీనివాస్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## తలమడ్లలో వాలీబాల్ కోచింగ్

రాజంపేట,మే 11(ఆంధ్రజ్యోతి):మండలంలోని తలమడ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం జిల్లా యువజన క్రీడలశాఖ ఆధ్వర్యంలో వాలీబాల్‌కోచింగ్ నిర్వహించినట్లు వ్యాయమ ఉపాధ్యాయుడు బాలు తెలిపారు.తలమడ్ల,తాడ్వాయిఅండర్ 14,17క్రీడాకారులకు ఫ్రెండ్లీ మ్యాచెస్ నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాడ్వాయి పీడీ సంగారెడ్డి, సీనియర్ క్రీడాకారులుస్వామి,సాయికుమార్, బాబాగౌడ్, సృజన్, శ్రవణ్‌రెడ్డి పాల్గొన్నారు.

## వేల్పూర్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


పాల్గొన్న పూర్వవిద్యార్థులు

వేల్పూర్,మే 11(ఆంధ్రజ్యోతి):వేల్పూర్ మండల కేంద్రంలో హైస్కూల్‌లో పూర్వ విద్యార్థులు (1999-2000) బ్యాచ్ కు చెందిన ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమాంలో ఆరోజు విద్యా బోధించిన ఉపాధ్యాలకు పూల మాలతో సత్కరించి సన్మానించారు.విద్యార్థులు గత జ్ఞాపకాలను నెమరేసుకుని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

## నందిపేట్‌లో..



నందిపేట్‌లో సమావేశమైన పూర్వ విద్యార్థులు

ఆర్మూర్ రూరల్, మే11 (ఆంధ్రజ్యోతి):మండల కేంద్రంలోని నందిప్రగతి హైస్కూల్ 1999-2000 విద్యా సంవత్సరపు పదవ తరగతి విద్యార్థులు ఆదివారం స్థానిక సాయిఫంక్షన్ హాల్‌లో పూర్వవిద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. 25 ఏళ్ల అనంతరం కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆనాటి తీపిగుర్తులను మననం చేసుకుంటు ఉల్లాసంగా గడిపారు. తమకు విద్యాబుద్దులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## తొర్తిలో ..


పాల్గొన్న 2008-09 బ్యాచ్ విద్యార్థులు

ఏర్గట్ల,మే11(ఆంధ్రజ్యోతి):మండలంలోని తొర్తి గ్రామంలోఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో2008-2009 బ్యాచ్ విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అందులో భాగంగా తమతో పాటు చదువుకున్న విద్యార్థులను చాలా సంవత్సరాలుగా కలుసుకున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. తమకు విద్యా బోధన చేసిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుపతి, కిరణ్, అమర్‌దాస్, అంజద్, ఈశ్వర్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## కోటగిరిలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


కోటగిరిలో గురువును సన్మానిస్తున్న విద్యార్థులు

కోటగిరి,మే11(ఆంధ్రజ్యోతి): కోటగిరి మండల కేంద్రంలోని శ్రీ అరవింద విద్యానికేతన్ పాఠశాలలో ఆదివారం 1999-2000బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సిల్వర్ జూబ్లీని పురస్కరించుకుని ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన విద్యార్థులు ఒకరినొకరు అప్యాయంగా పలకరించుకున్నారు. పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్దులు నేర్పిన గురువులను సన్మానించారు. పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సాయిరాం, మహేష్, శివ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నవీపేటలో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**● 25సంవత్సరాల తర్వాత తమ తోటి స్నేహితులతో అపూర్వ కలయిక**


మాధవ విద్యానికేతన్ హైస్కూల్ 1999-2000 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు

నవీపేట,మే11(ఆంధ్రజ్యోతి): నవీపేటలోని శ్రీ మాధవ విద్యానికేతన్ హైస్కూల్‌కు చెందిన 1999-2000 టెన్త్ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం మండలంలోని పొతంగల్‌లోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. 25సంవత్సరాల తర్వాత తమ చిన్ననాటి స్నేహితులను కలుసుకుని ఒకరికొకరు అప్యాయంగా పలకరించుకున్నారు. ప్రస్తుతం తాము చేస్తున్న వృత్తి, నివసిస్తున్న ప్రదేశం వంటి సమాచారాన్ని ఒకరికొకరు పంచుకున్నారు. తమ కుటుంబ సభ్యులు, పిల్లలను ఒకరికొకరు పరిచయం చేసుకున్నారు. తమ విద్యను నేర్పించి తాము ఉన్నత స్థానం పొందడానికి కృషి చేసిన ఉపాధ్యాయ సిబ్బందిని శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయుల పాదాలకు నమస్కరించి వారి ఆశీస్సులు తీసుకున్నారు. తమతో పాటు చదువుకుని మధ్యలో అకాల మృతి చెందిన పలువురు తమ తోటి స్నేహితులకు నివాళులు అర్పించారు. మధ్యాహ్నం సమయంలో పూర్వ విద్యార్థులు తమ కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ సిబ్బందితో కలిసి పూర్వ విద్యార్థులు గ్రూప్ ఫోటో దిగారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మువ్వ నాగేశ్వర్ రావు, ఉపాధ్యాయ సిబ్బంది, పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

## ఆలూర్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


ఆర్మూర్ -2) ఆలూర్‌లో సమావేశమైన పూర్వ విద్యార్థులు

ఆర్మూర్ రూరల్, మే 11(ఆంధ్రజ్యోతి): ఆలూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాటశాలలో 1985-86 విద్యాసంవత్సరంలో పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సుమారు 40 సంవత్సరాల అనంతరం కలుసుకున్న అప్పటి విద్యార్థులు ఆనాటి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఉల్లాసంగా గడిపారు. తమకు చదువు నేర్పిన ఉపాధ్యాయులను శాలువ, మెమెంటోలతో సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని సమావేశాలు ఏర్పాటు చేసుకొని పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారం అందించాలని పూర్వ విద్యార్థులు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో గిరిబాబు, వినోద్, మల్లయ్య, బోజన్న, భూమేష్, నర్సయ్య, పోశెట్టి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## భీమ్‌గల్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన పూర్వ విద్యార్థులు

భీమ్‌గల్, మే 11(ఆంధ్రజ్యోతి): భీమ్‌గల్‌లోని సరస్వతి విద్యామందిరం ఉన్నత పాఠశాలలో చదివిన 2005-06 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఎల్‌జీ ఫంక్షన్‌హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల అధ్యక్షుడు డాక్టర్ వసంత్‌రెడ్డి మాట్లాడుతూ శిశుమందిర్‌లో నేర్చుకున్న క్రమశిక్షణను, సంప్రదాయాలను భవిష్యత్తులో కూడా పాటించాలని పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాని తమవంతుగా సామాజంలో పేదవారిని ఆదుకోవాలని, దేశరక్షణకు, దేశఅభివృద్ధికి తోడ్పడాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

కోటగిరి,మే11(ఆంధ్రజ్యోతి): పొతంగల్ మండలంలోని కొడిచర్ల శివారులో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను ఆదివారం ఎస్ఐ సునీల్ పట్టుకున్నారు. ఇసుక అక్రమ రవాణా కొనసాగుతుందని వచ్చిన ఫిర్యాదు మేరకు ట్రాక్టర్‌ను పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించామని ఎస్ఐ తెలిపారు. అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కమ్మర్‌పల్లిలో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం


అపూర్వసమ్మేళనంలో పాల్గొన్న కమ్మర్‌పల్లి 2000-2001పూర్వ విద్యార్థులు

కమ్మర్‌పల్లి,మే11:(ఆంధ్రజ్యోతి) కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోనిఉన్నత పాఠశాలకు చెందిన 2000-2001 విద్యాసంవత్సర పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థులు 24ఏళ్ల తరువాత ఒక చోట కలుసుకుని గెట్టుగెదరు కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాలలో వివిధ వృత్తులు, వ్యాపారాలు, ఉద్యోగులు స్థిరపడినపూర్వ విద్యార్థులు ఆదివారం కమ్మర్‌పల్లి మండలకేంద్రంలో ఉన్నత పాఠశాలకు చేరుకున్నారు. 24 ఏళ్లకు కలుసుకున్నవీరు ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకుంటూ యోగక్షేమాలు, ప్రస్తుత వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్దులు నేర్పిన ఉపాధ్యాయులను పూల మాలలు, శాలువలు, జ్ఞాపికలతో సన్మానించుకుని వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అంతకు ముందు తాము చదివిన పాఠశాలలో తరగతగదిలో కూర్చొని గతస్మృతులను గుర్తు చేసుకున్నారు. అనంతరం కల్యాణ మంటపంలో ఆడిపాడుతూ.. గంతులువేశారు. రోజంతా ఆనందడోలికల్లో మునిగి తేలారు. అందరుకలిసి సహపంక్తి భోజనాలు చేశారు. అపూర్వ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు ప్రవీన్, రాజీవ్‌గాంధీ,తదితరులు పాల్గొన్నారు. అంతుకు ముందు తమకు విద్యానేర్పిన గురువులను, సాటివిద్యార్థులను, దేశంకోసం ప్రాణత్యాగాలు జేసిన వీరజవాన్లను గుర్తు చేసుకుంటూ రెండు నిముషాలు మౌనం పాటించారు.

**● 1995-95 బ్యాచ్‌విద్యార్థుల అపూర్వ సమ్మేళనం**

కమ్మర్‌పల్లి మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో 1995-96 బ్యాచ్ పదోతరగత విద్యార్థులు అపూర్వ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆదివారం కమ్మర్‌పల్లి ఉన్నత పాఠశాలకు 30 ఏళ్లతరువాత ఒక చోట కలుసుకుని పరస్పరం యొగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా తమకు విద్యాబుద్దులు నేర్పిన గురువులు రుక్మయ్య, గుండోజి దేవేందర్,రాజేశ్వర్‌లను శాలువలు కప్పి సన్మానించుకున్నారు. అనంతరం అందరు కలిసి సహపంక్తిభోజనాలు చేశారు.ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఆక్స్‌ఫడ్ శ్రీనివాస్, చింత ప్రవీన్ , బద్దంరాజశేఖర్(బద్రీ), దశాగౌడ్, ధర్మయ్య, రమేష్, రవిందర్, అనీల్, సుజాత, ఈర్నాల రాజేందర్, నీత, అన్నపూర్ణ, కవిత తదితర పూర్వ విద్యార్థి విద్యార్థినులు పాల్గొన్నారు.


అపూర్వ సమ్మేళనంలో పాల్గొన్నకమ్మర్‌పల్లి 1995-96 బ్యాచ్ విద్యార్థులు




పెంటాఖుర్దు గ్రామంలో వృథాగా మారిన పశువుల నీటి తొట్టి దృశ్యం

అమ్దాపూర్‌లో..

# పశువుల దాహార్తి తీరేదెలా..!?

● గ్రామాల్లో వృథాగా మారిన నీటి తొట్టీలు

బోధన్‌రూరల్, మే 11 (ఆంధ్రజ్యోతి): అసలే ఎండకాలం పశువుల దాహార్తి కోసం నిర్మించిన నీటి తొట్టీలు వృథాగా ఉన్నాయి. బోధన్ మండలంలోని పెంటాఖుర్దు, అమ్దాపూర్, బెల్లాల్ తదితర గ్రామాలలో ఉపాధి హామీ నిధులతో పశువుల దాహార్తిని తీర్చడం కోసం లక్షల రూపాయల నిధులతో నిర్మించిన పశువుల తొట్టెలు వృథాగా మారడంతో పశువుల దాహార్తి తీరేదెలాని గ్రామాల్లో రైతులు ప్రశ్నిస్తున్నారు. పలు గ్రామాల్లో పశువుల నీటి తొట్టీల చుట్టు ముళ్లపొదలు ఏర్పడడంతో పశువులకు సైతం తాగునీరు అందడం లేదు. లక్షలతో నిర్మించిన నీటి తొట్టెలు నిర్లక్ష్యంగా మారాయని పశువుల పెంపకం దారులు వాపోతున్నారు. నీటి తొట్టెల చుట్టూ ముళ్లపొదలు ఏర్పడడంతో నీటి తొట్టీకె దారేదని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం నిధులు వెచ్చించిన అభివృద్ధి పనులు చేపట్టిన అవి ఎందుకు పనికి రాకుండా వృథాగా మారుతున్నాయి. ఇందుకు నిదర్శనం బోధన్ మండలంలోని పెంటఖుర్దు గ్రామంలో వృథాగా మారిన పశువుల నీటి తొట్టె. గ్రామంలో సుమారు 3 పశువుల తొట్టీలను, అలాగే మండలంలో గ్రామానికొకటి రెండు చొప్పున పశువుల దాహార్తిని తీర్చడం కోసం వీటిని నిర్మించారు. ఒకవైపు ఎండలు రోజురోజుకు మండుతుంటే గ్రామాల్లోని పశువులకు తాగునీటి వసతిని కల్పించే ఈ నీటి తొట్టీలు కొన్ని శిథిలావస్థకు చేరగా మరికొన్ని నీరులేక వృథాగా మారాయి. పశువుల నీటి తొట్టె చుట్టు ముళ్ల పొదలు ఏర్పడ్డాయి. పశువుల ఒక్కో నీటి తొట్టె నిర్మాణానికి ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా సుమారు 20 వేల రూపాయలకు పైగా కేటాయించారు. వంద వరకు నిర్మాణాలు పూర్తి చేసుకోగా వాటికి లక్షలలో ఖర్చుచేశారు. అయిన వాటిలో కొన్ని ఇప్పటికే ఎందుకు పనికి రాకుండా పోయాయి. మరికొన్నింటిలో ఇప్పటికి నీటిని నింపిన దాఖలాలు లేవు. కాని నిత్యం ఈ నీటి తొట్టీలలో ఉదయం, సాయం కాలం నీటిని నింపి పశువులకు తాగేందుకు అందుబాటులో ఉంచాలి. మండలంలోని కొన్ని గ్రామాలలో అలాంటి ప్రక్రియకు పంచాయతీలు మంగళం పాడారు. ఇప్పటికైనా మండలంలోని అన్ని గ్రామాలలో నిర్మించిన నీటి తొట్టీలను వేసవికాలం దృష్ట్యా ప్రత్యేక చర్యలు చేపట్టి నీటిని నింపాలని మండలం లోని పలు గ్రామాల పశువుల పెంపకందారులు కోరు తున్నారు.

### ఊళ్లో పశువుల తొట్టీలు వృథాగా ఉన్నాయి

● రాములు, పెంటాఖుర్దు



గ్రామంలో నిర్మించిన పశువుల దాహార్తిని తీర్చే నీటి తొట్టెలు వృథాగా ఉన్నాయి. ఉదయం సాయంత్రం వీటిలో నీళ్లు నింపడం లేదు. ఎండ కాలం నీళ్ల కోసం పశువులు అల్లాడుతుంటే చూడ లేకపోతున్నాం. నీటి తొట్టెలలో ఉదయం సాయంత్రం నీళ్లు నింపి పశువుల దాహం తీర్చాలి.

ప్రారంభానికి నోచుకోని

# పల్లె దవాఖాన భవనం

●పశువుల ఆస్పత్రి భవనంలో కొనసాగుతున్న పల్లె దవాఖాన



ముత్యంపేటలో పూర్తయిన పల్లె దవాఖాన భవనం

దోమకొండ, మే 11(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ కార్యాలయాలకు ప్రభుత్వ భవనాలు లేక ప్రైవేటు భవనాల్లో కార్యాలయాలు ఏర్పాటు చేసి విధులు నిర్వహిస్తుంటారు అధికారులు. ఉదహరణకు దోమకొండలోని అబ్కారీ కార్యాలయంకు స్వంత బిల్డింగ్ లేక ప్రైవేటు భవనంలో కొనసాగుతుంది. కానీ ముత్యంపేట గ్రామంలో మాత్రం వింతగా ఉంది. పల్లె దవాఖాన బిల్డింగ్ పూర్తి అయిన నెలలు గడుస్తున్న కూడా అది స్వాధినం చేసుకోవడం లేదు అధికారులు.ముత్యంపేట గ్రామంలో గ్రామ పంచాయతీ ఎదురుగా పల్లె దవాఖాన బిల్డింగ్ పూర్తి అయింది. అయిన కుడా అక్కడ పశువుల ఆసుపత్రి బిల్డింగ్‌లోని ఓ భవనంలో పల్లె దవాఖాన ఏర్పాటు చేసి మనుషులకు చికిత్సలు అందిస్తున్నారు. పశువుల ఆసుపత్రి, మనుషులకు సంబంధించి రెండు పక్క పక్కనే ఉండటంతో పల్లె దవాఖానకు ప్రజలు వెళ్లాలంటే జంకుతున్నారు. పూర్తి అయిన భవనం అధినంలోకి తీసుకుని పల్లెదవాఖానాను ప్రారంభించడంలో జిల్లా అధికారులు ఎందుకు చోరవ తీసుకోవడం లేదని ముత్యంపేట, చింత మాన్‌పల్లి గ్రామాల ప్రజలు చర్చించుకుంటున్నారు.



కల్వరాల్ పాఠశాలలో కంప్యూటర్ శిక్షణ ఇస్తున్న దృశ్యం




కల్వరాల్‌లో ఉత్తమ విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

# సత్ఫలితాలిస్తున్న వేసవి శిబిరాలు

● ప్రతిభ చాటుతున్న కల్వరాల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ● వీడీసీ, పూర్వ విద్యార్థుల సహకారంతో ముందుకు సాగుతున్న పాఠశాల

● ఏడుగురు విద్యార్థుల నుంచి 55 మంది విద్యార్థుల వరకు పదో తరగతిలో చేరిక ● అందరి సహకారంతో 581మార్కులు సాధించి జిల్లాస్థాయిలో నిలిచిన పాఠశాల

సదాశివనగర్, మే 11(ఆంధ్రజ్యోతి): గ్రామాభివృద్ధి సహకారం, పూర్వ విద్యార్థుల సహకారం, పాఠశాల ప్రధానోపాధ్యాయుల విశేష కృషితో జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల విభాగంలో కల్వరాల్ ప్రభుత్వ పాఠశాల ప్రథమ స్థానంలో నిలవడం పట్ల గ్రామస్థుల ఆనందానికి హద్దులు లేకుండా పోతుంది. ఏడుగురు విద్యార్థులు ఉన్న పాఠశాలలో పాఠశాలనే మూసి వేయాలన్న ఆలోచన ఉన్న సమయంలో విష్ణువర్ధన్‌రెడ్డి ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టి గ్రామస్థులతో అనేక సార్లు సమావేశాలు ఏర్పాటు చేసి 55మంది విద్యార్థులను పదో తరగతిలో చేర్పించి ఉన్నత ఫలితాలను సాధించడం నిజంగా అభినందనీయం.

### విద్యార్థులకు పలు అంశాలపై శిక్షణ తరగతులు

కల్వరాల్ ఉన్నత పాఠశాలలో ఏప్రిల్ 15వ తేది నుంచి ప్రారంభమైన వేసవికాల శిక్షణ శిబిరంలో పాఠశాలలో చదివే విద్యార్థులతో పాటుగా మిగతా పాఠశాలలకు చెందిన విద్యార్థులకు జీవితంలో ఉప యోగ పడే కంప్యూటర్ శిక్షణ అందిస్తున్నారు. కంప్యూటర్‌పై పూర్తి అవగాహన ఏర్పడే విధంగా ఎంఎస్ ఆఫీస్, మాథ్స్ కమ్యూనికేట్, ఇంగ్లీష్ గ్రామర్, దేశభక్తి వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ ఏర్పాటు చేయడం జరిగింది. వేసవి సెలవుల్లో ప్రారంభం నుంచి ప్రతీ రోజు ఉదయం 8గంటల నుంచి 11 గంటల వరకు, సాయంత్రం 5గంటల నుంచి రాత్రి ఏడు గంటల వరకు సుమారు 100 మంది విద్యార్థులకు బ్యాచ్‌ల వారీగా శిక్షణను ఇవ్వడం జరుగుతుంది. పూర్వ విద్యార్థులు గ్రామాభివృద్ధి కమిటీ గ్రామస్థులు అందిస్తున్న సహకారం మరువలేనిదని పాఠశాల ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్‌రెడ్డి అంటున్నారు. మార్చి 7వ తేదిన నిర్వహించిన వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా పూర్వ విద్యార్థుల సహకారంతో పాఠశాలలో చాలా వరకు ఆధునీకరణ చేయించడం జరిగిందన్నారు. పాఠశాలకు కావాల్సిన మౌలిక వసతులు సమకూర్చుకోవడం జరిగిందనిపూర్వవిద్యార్థుల సహకారంతో మూడు కంప్యూటర్లను తాను రెండు కంప్యూటర్లను పాఠశాలలో అందుబాటులోకి తేవడంతో విద్యార్థులకు ఉపయోగకరంగా ఉందని తెలిపారు. వీడీసీ సహకారంతో పాటశాలలో ఇన్వెర్టర్‌ను ఏర్పాటు చేసి విద్యుత్‌కు అంతరాయం కలగకుండా శిక్షణ అందజేయడం జరుగుతుందని తెలిపారు.

### శిక్షణ చాలా ఉపయోగకరం

● రచన, విద్యార్థినీ, కల్వరాల్



వేసవి సెలవుల్లో మా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పూర్వ విద్యార్థుల సహకారంతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ శిక్షణలో చాలా అంశాలు నేర్చుకుంటున్నాము. ఎంఎస్ ఆఫీస్, మ్యాస్ ఏఐ వంటి అంశాలు, ఇండోర్ గేమ్స్ కూడా నేర్చు కోవడం జరుగు తుంది. ఈ శిక్షణ మాకు చాలా సంతోషం కలిగిస్తుంది.

### మంచి ఫలితాలను అందిస్తున్న శిబిరం

● కుంట రాజిరెడ్డి, వీడీసీ చైర్మన్



వేసవి కాల శిక్షణ శిబిరంతో విద్యార్థులు మంచి ఫలితాలను సాధిస్తు న్నారు. అంతేకాకుండా విద్యార్థులకు ఈ శిబిరం చాలా ఉపయోగకరం. రెండు నెలల క్రితం ప్రజల సహకారంతో ప్రారంభమైన వేసవికాల శిక్షణ శిబిరం గ్రామంలోని విద్యార్థుల నుంచి మంచి స్పందన వస్తుంది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాగా శ్రద్ధ వహించడంతో విద్యార్థులు మంచి ఫలితాలను సాధించారు.

### పాఠశాలలో అనేక మార్పులు జరిగాయి

● సలీమా, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు

పాఠశాలకు ప్రధానోపాధ్యాయులుగా విష్ణువర్దన్ రెడ్డి వచ్చిన తర్వాత తమ పాఠశాలలో అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలను పూర్వ విద్యార్థులు, వీడీసీ సహకారంతో ఏర్పాటు చేసుకున్నాం. ఏడుగురు విద్యార్థుల నుంచి 55 విద్యార్థులకు పెంచడం జరిగింది. 581 మార్కుల సాధించి జిల్లాలో ప్రభుత్వ పాఠశాల విభాగంలో మొదటి స్థానంలో నిలపడం జరిగింది. ఈ విద్యా సంవత్సరం 100 మందికి పైగా విద్యార్థులను చేర్చుకోవాలన్నదే లక్ష్యంగా మంచి నాణ్యమైన విద్య అందించడం కోసం ప్రణాళిక ఏర్పాటు చేయడం జరుగుతుంది.

# వేగంగా భూ భారతి దరఖాస్తుల సర్వే

● శెట్పల్లి సంగారెడ్డిలో అత్యధికంగా 910 దరఖాస్తులు ● పరిశీలనకు 9 బృందాల ఏర్పాటు

● భూ భారతితో నెల రోజులుగా నిలిచిన భూముల రిజిస్ట్రేషన్లు

లింగంపేట, మే 11 ఆంధ్రజ్యోతి) : భూ భారతి పైలెట్ మండలమైన లింగంపేటలో దరఖాస్తుల సర్వే వేగంగా సాగుతుంది. గత నెల 17 నుంచి 30వరకు నిర్వహించిన రెవెన్యూ సదస్సులో 4225 దరఖాస్తులు వచ్చాయి. అత్యధికంగా అసైన్డ్, కొత్త పట్టా పాసుపుస్తకాల సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయి. శెట్పల్లిలో నిర్వహించిన సమావేశానికి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హజరయ్యారు. మండలంలో అత్యధికంగా శెట్పల్లిసంగారెడ్డి రెవెన్యూ గ్రామంలో 910 దరఖాస్తులు వచ్చాయి.

### అసైన్డ్, పీపీబీ సమస్యలే ఎక్కువ

లింగంపేట మండలంలో భూ భారతి రెవెన్యూ సదస్సులో ఎక్కువగా అసైన్ భూములకు, పీపీబీ భూముల సమస్యలే ఎక్కువగా వచ్చాయి. నిబంధనల ప్రకారం అసైన్డ్ భూములు, ప్రభుత్వ భూములు, ఇనామ్ భూములు, దేవాలయ భూములు కొనడానికి వీలు లేదు చాలా చోట్ల ఇతరుల చేతుల్లోకి మారాయి. విచారణకు 9బృందాలను ఏర్పాటు చేశా రు. ఒక్కో బృందంలో తహసీల్దార్, డీటీ, సీనియర్ అసిస్టెంట్, సర్వేయర్ల ను నియమించారు. వచ్చిన దరఖాస్తుల ఆధారంగా ఒక్కో బృందానికి 400 దరఖాస్తులను కేటాయించి ఆ బృందం పరిశీలించి విచారణ చేస్తున్నారు. భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం అనువుగా ఉన్న దరఖాస్తులకు అనుమతులు ఇవ్వనున్నారు.

### 1443 దరఖాస్తుల పరిశీలన పూర్తి

మండలంలో 9 బృందాలు దరఖాస్తులను క్షేత్ర పర్యటన చేసి గ్రామంలో విచారణ చేపట్టి 1443 దరఖాస్తులను పరిశీలించినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. ప్రతీ రోజు కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ మండలంలోని ఏదో ఒక గ్రామంలో క్షేత్ర పర్యటన చేసి సర్వేను పర్యవేక్షిస్తున్నారు. రెండు రోజులకు ఒకసారి మండల పరిషత్తు కార్యాలయంలో రెవెన్యూ అధికారులతోను, అటవి అధికారులతోను, సర్వే అధికారులతోను సమీక్ష సమావేశం నిర్వహించి ఎప్పటికప్పుడు అధికారులకు సూచనలు సలహాలు ఇస్తున్నారు. మండలంలోని రెవెన్యూ గ్రామాల్లో భూభారతి డెస్క్ వర్క్ కేంద్రాలను ఏర్పాటు చేసి వివరాలను రికార్డు చేస్తున్నారు. రాష్ట్రంలోని నాలుగు పైలెట్ మండలాల్లో ఈ నెల ఆఖరులోపు సర్వే పనులు పూర్తి చేసి జూన్ 2వరకు పట్టా పాసుపుస్తకాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయిం చింది. అందుకు జిల్లా కలెక్టర్ నుంచి సబ్ కలెక్టర్, అదనపు కలెక్టర్లు సైతం క్షత్రే స్థాయిలో ప్రతీ రోజుల పర్యవేక్షణ చేస్తున్నారు. భూ భారతి చట్టం ప్రకారం ఎలాంటి సమస్యలు లేని రైతులకు పట్టాలు అందించేందుకు కృషి చేస్తున్నారు.



క్షేత్రస్థాయి పర్యటనలో పాల్గొన్న కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ (ఫైల్)

### భూ భారతితో నిలిచిన భూముల రిజిస్ట్రేషన్లు

మండలంలో గత నెల 15నుంచి భూముల రిజిస్ట్రేషన్లు నిలిచి పోయాయి. ప్రభుత్వం ధరణి స్థానంలో భూ భారతి పోర్టల్‌ను ప్రవేశపెట్టిన తొలిరోజు నుంచి ఇప్పటి వరకు ఒక్క రిజిస్ట్రేషన్ కాలేదు. దానికి కారణం రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి ప్రాజెక్టును పైలెట్ మండలంగా లింగంపేట మండలాన్ని ఎంపిక చేయడంతో రెవెన్యూ అధికారులు రెవెన్యూ సదస్సులలో పాల్గొంటుండగా భూముల రిజిస్ట్రేషన్ చేసేందుకు రెవెన్యూ అధికారులు ఎవరు అందుబాటులో లేకపోవడంతో రిజిస్ట్రేషన్లు నిలిచి పోయాయి. రిజిస్ట్రేషన్లు జరిగే అవకాశం లేదని రెవెన్యూ అధికారులు చెబుతుండడంతో రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. డబ్బులు అవసరమైన రైతులు తమ భూములను అమ్ముకునేందుకు బయానాలు తీసుకుని ఇప్పటికే నెల రోజులు దాటిందని మరో నెల రోజుల వరకు రిస్ట్రేషన్‌లు ఉండవని తెలియడంతో భూములు కొనుగోలు చేసిన రైతులు తమ డబ్బులు తమకు ఇవ్వాలని ఒత్తిడి చేస్తున్నారని వారంటు న్నారు. అధికారులు స్పందించి రిజిస్ట్రేషన్‌ల పక్రియను ప్రారంభించాలని మండల రైతులు కోరుతున్నారు.

# రోడ్డు వేశారు.. మొరం మరిచారు!

దోమకొండ, మే 11 (ఆంధ్రజ్యోతి): రోడ్డు నిర్మించారు.. కానీ పక్కన మొరం వేయడం మరిచి పోయారు. దోమకొండ నుంచి మొదలుకొని గొట్టుముక్కుల, లక్ష్మీదేవునిపల్లి మీదుగా బిక్కనూర్ దగ్గర వరకు రోడ్డును వేశారు. కానీ కొంత మేర రోడ్డు పక్కన మొరం వేయకపోవడంతో ద్వీచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురౌతున్నారు. ఎదురుగా లారీ, బస్సు, ఇతర వాహనాలు వచ్చిన సమయంలో టూవీలర్‌లు రోడ్డు దిగి మళ్లీ ఎక్కే సమయంలో స్కిడ్ అయి రోడ్డుపై పడిపోతున్నారు. రోడ్డు వేసిన రెండు నెలల కాలంలోనే పది వరకు టూవీలర్‌లపై నుంచి వ్యక్తులు కిందపడి గాయాల పాలయ్యారు. దోమకొండ, గొట్టిముక్కుల, బిక్కనూర్, సంగమేశ్వర్‌తో పాటు ఇతర గ్రామాలకు చెందిన వ్యక్తుల బైక్‌లు స్కిడ్ అయి కింద పడిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. మూల మలుపుల వద్ద వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని భయంతో వాహనాలు నడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి మొరం వేయనిచోట మొరం వేయించాలని వాహనదారులు కొరుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ దృష్టికి గొట్టుముక్కుల గ్రామస్థులు తీసుకెళ్లగా వారం రోజుల క్రితం ఎంపీడీవో సంబంధిత శాఖ అధికారులకు మొరం వేయాలని తెలిపిన అధికారుల నుంచి ఎలాంటి స్పందన రాలేదు.



రోడ్డు పక్కన మొరం వేసిన దృశ్యం



# పశువులకు టీకాలతో గాలికుంటు వ్యాధి దూరం

• ముందస్తు జాగ్రత్తలతో నివారణ సాధ్యం: కమ్మర్‌పల్లి మండల పశువైద్యశాఖ అధికారి డాక్టర్ రాజశేఖర్ రావు

కమ్మర్‌పల్లి, మే 11 (ఆంధ్రజ్యోతి): పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ కోసం పాడి రైతులు ముందస్తు చర్యలు తీసుకోవాలని కమ్మర్‌పల్లి మండల పశు వైద్యశాఖ అధికారి డాక్టర్ ఎ. రాజశేఖర్‌రావు సూచించారు. రైతులు తగు జాగ్రత్తలు తీసుకుంటే గాలి కుంటు వ్యాధిని సమర్థవంతంగా నివారించవచ్చున్నారు. దేశవాలి పశువుల్లో కన్నంకరి జాతి పశువుల్లో ఈ వ్యాధి తీవ్రత అధికంగా ఉంటుందన్నారు. దేశవాలి పశువుల్లో ప్రాణనష్టం ఉండదన్నారు. మార్చి, ఏప్రిల్, ఆగస్టు మాసాల్లో ఈ వ్యాధి ఎక్కువగా వస్తుందన్నారు. ప్రస్తుతం టీకాల కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఈవ్యాధి పికోర్న విరిడి కుటుంబానికి చెందిన స్రోస్ వైరస్ వల్ల వస్తుందన్నారు. ఈ వ్యాధి వల్ల ఆవులు, గేదెల పాల ద్వారా దూడకు వ్యాప్తిస్తుందన్నారు.

### వ్యాధి లక్షణాలు - నివారణ

పశువులకు సంక్రమించే గాలికుంటువ్యాధి లక్షణాలు ఏడీసీ ఆసియా 1,22,10 అనే వైరస్ వల్ల వ్యాపిస్తుంది. ఇది ఒక అంటు వ్యాధిలాంటిదే ఈ వ్యాధి వల్ల పశుమరణాలు తక్కువగానే ఉంటాయికాని పశువుల్లో ఉత్పాదక శక్తి, సామర్థ్యం కుంటుపడిపోతుంది. గాలికుంటు వ్యాధి యుక్త వయస్సులో ఉన్న పశువులకు సంక్రమిస్తుంది. పశువుల్లో రోగ నిరోధక శక్తి తగ్గి బలహీనపడతాయి. వీటిలో దేశావాళి పశువుల కన్నా సంకర జాతి పశువుల్లో అధికంగా కనిపిస్తుంది. గాలికుంటు వ్యాధి సోకిన పశువుల శరీర ఉష్ణోగ్రత 104 నుంచి 106 డిగ్రీ ల సెల్సీయాస్‌గా ఉంటుంది. నోటి ఇఫీథిలియం, పళ్లు, చిగుళ్లు, నాలుకు లోపలిభాగంలో బొబ్బలు ఏర్పడి అవి 24 గంటల్లోనే చితికి పోవడంతో నొప్పి ఏర్పడి మేత తినవు, నోటి నుంచొ సొంగ కారు కారుతుంది. పశువు గిట్టల మధ్య బొబ్బలు ఏర్పడి తదుపరి పగిలి రక్తం కారుతుంది. దీంతో కాలు మోపని పశువు కుంటుతూ నడుస్తుంది. పశువు పొదుగుపై బొబ్బలు ఏర్పడి, పొదుగుపై వాపు ఏర్పడుతుంది. వ్యాధి సోకిన పశువు దూడలకు పాటు పడితే దూడలు మరణిస్తాయి. ఎడ్లు పొలం పనులు చేయలేక నీరసించి పోతాయి, పాడి పశువుల్లో పాల ఉత్పత్తి తగ్గిపోతుంది. చూలి పశువుల్లో గర్భస్రవాలు అవుతాయి, రక్తహీనత కలిగి శ్వాస అతి కష్టంగా తీసుకుంటాయి, ఎండ వేడిని తట్టుకోలేక నీరసించి పోతాయి.



పశువు కాలిగిట్టల అడుగు భాగంలో ఏర్పడిన పుండ్లు



వ్యాధితో పశువు నాలికపై ఏర్పడిన బొబ్బలు



పశువు నోటి చిగుల్ల వాపు

### వ్యాధి సోకిన పశువులకు చికిత్స విధానం..

గాలికుంటు వ్యాధి సోకిన పశువును మొదట మంద నుంచి వేరు చేసి ప్రాథమిక చికిత్సనందించాలి. గిట్టలమధ్య పుండ్లకు పొటాషియం పర్మాంగనేట్ కలిపిన నీటితో గిట్టల మధ్య శుభ్రంగా కడగాలి, నోటి పుండ్లకు జింక్ ఆక్సయిడ్, లోదాక్సిన్, హిమాక్స్ వంటి ఆయింట్‌మెంట్‌లు పూయాలి. పుండపై ఈగలు వాలకుండా వేపనూనె, నిమ్లీట్ మందులు వాడాలి. అంటిబయోటిక్ మందులు నాలుగు నుంచి ఐదు సార్లు వినియోగించాలి. నోటిలోని చిగుళ్ల పుండ్ల పొరల అభివృద్ధికి విటామిన్ సీ కలిగిఉండే ఫైడర్ ఆప్థోకేర్ వంటివి వాడాలి వ్యాధి సోకిన పశువులు అరోగ్యవంతమైన పశువుల దరి చేరి ముక్కు నుంచి వదిలన శ్వాస ద్వారా వైరస్ వ్యాప్తి చెంది వ్యాధి సోకుతుంది. వ్యాధి సోకిన పశువుల నుంచి విడదలయ్యో అంతస్రవాలలో వైరస్ కలిగి ఉండి వ్యాధికి గురవుతాయి. వ్యాదిలక్షణాలు కనబడే నాలుగు రోజుల ముందు వరకు పాలలోను వైరస్ ఉంటుంది.

### గాలికుంటు వ్యాధి నివారణ..

వ్యాధి సోకిన పశువులకు వ్యాధి నిరోదక టీకాలు మొదట మూడునెలల వయస్సులో వేయించాలి. తదుపరి ప్రతీ సంవత్సరం సీజన్‌లో తప్పనిసరి వేయించాలి.ముఖ్యంగా ఆంబోతులు, దున్నల వీర్యం ద్వారా ఈ వ్యాధి సోకే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. వ్యాధి సోకిన వాటితో కలవకుండా సుమారు 3 నెలల పాటు సంపర్గానికి దూరంగా ఉండేల చర్యలు తీసుకోవాలి వ్యాధి సోకిన పశువులతో పాటు దూడలకు సైతం శ్రేయస్కారం కాదు, మనుషులు కూడా పాలను బాగా మరగకాచి వినియోగించాలి. వ్యాధి సోకిన పశువులకు సత్వరం వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి. ఈ సమయాల్లో గ్రామాల్లో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహింపచే శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి.

(ఐదో పేజీ తరువాయి)

## బకాయిల భారం.. విద్యార్థులకు శాపం!

### ఉన్నత చదువులకు దూరమవుతున్న విద్యార్థులు

పేదలకు ఉన్నత విద్య అందాలని ప్రభుత్వం బెస్ట్ అవైలబుల్ స్కీమ్ పథకానికి శ్రీకారం చుట్టగా ఇప్పుడు బకాయిల భారం ఆ పథకం కింద చదివిన విద్యార్థుల ఉన్నత చదువులకు శాపంగా మారుతుంది. 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఈ పథకం కింద చదివిన విద్యార్థులు ఇప్పుడు 10వ తరగతి పూర్తికావడంతో ఉన్నత చదువులు చదివేందుకు తప్పనిసరిగా టీసీ, మార్కుల మెమో, బోనాఫైడ్‌లు కళాశాలల్లో, ఇతర విద్యాసంస్థల్లో ఇవ్వాల్సి ఉండటంతో వారంతా ప్రైవేటు పాఠశాలల చుట్టూ తిరుగుతున్నారు. ప్రభుత్వం నుంచి బకాయిలు విడుదల కాకపోవడంతో ప్రైవేటు విద్యాసంస్థలు సైతం విద్యార్థుల తల్లిదండ్రులు డబ్బులు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారు. దీంతో పేద విద్యార్థుల తల్లిదండ్రులు ఫీజులు చెల్లించడం తమవల్ల కాదని ఈ ఫీజులు చెల్లించి మళ్లీ ఇంటర్ ఫీజులు చెల్లించే పరిస్థితి లేదని ఎలాగైనా సర్టిఫికెట్ ఇవ్వాలని ప్రైవేటు విద్యాసంస్థలను వేడుకుంటున్నారు. జిల్లాలో 300 మందికి పైగా విద్యార్థులు ఈ పథకం కింద పదో తరగతి చదవగా వారికి ఉన్నత చదువుల కోసం సర్టిఫికెట్లు అందని పరిస్థితి నెలకొంది. జిల్లా కలెక్టర్ చొరవ చూపి బకాయిలు విడుదల చేయించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

### అప్పులు చేసి పాఠశాలలను నడుపుతున్నాం..

**:జయసింహాగౌడ్, ట్రస్మా రాష్ట్ర అధికార ప్రతినిధి**



ప్రభుత్వం నుంచి బెస్ట్ అవైలబుల్ పథకం కింద రెండేళ్లుగా నిధులు విడుదల కాక అప్పులు చేసి పాఠశాలలను నడుపుతున్నాం. సిబ్బందికి, టీచర్లకు జీతాలు ఇవ్వలేక బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలకు వాయిదాలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నాం. ఇప్పటికే బ్యాంకులు నోటీసులు పంపించాయి. ఈ పథకం ద్వారా డేస్కాలర్ స్కూల్ ఫీజు 28వేలు, హాస్టల్ విద్యార్థులకు 42వేలు మాత్రమే ప్రభుత్వం ఇస్తుంది. అయినప్పటికీ విద్యార్థుల పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని వారికి నాణ్యమైన విద్యతో పాటు మంచి భోజనం అందజేస్తున్నాం. ప్రభుత్వం ఇప్పటికైనా బకాయిలు విడుదల చేయాలి.

### విద్యార్థుల సర్టిఫికెట్లు ఇప్పించాలి..

**: పవన్‌రాజ్, విద్యార్థి తండ్రి**



బెస్ట్ అవైలబుల్ పథకం ద్వారా మా బాబు 10వ తరగతి పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించాడు. ఇప్పుడు ఇంటర్, ఇతర కోర్సుల్లో చేరేందుకు సర్టిఫికెట్లు అవసరం ఉన్నాయి. ప్రభుత్వం రెండేళ్లుగా నిధులు విడుదల చేయకపోవడంతో ప్రైవేటు పాఠశాలలు గత ఏడాది విద్యార్థులను ఇతర స్కూళ్లలో చదివించాలని చెప్పారు. అయినప్పటికీ తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకు 10వ తరగతి కూ డా ఈ పథకం కిందే చదివించారు. ఇప్పుడు ఖచ్చితంగా సర్టిఫికెట్ల కోసం ఫీజు చెల్లించాలని ప్రైవేటు స్కూళ్లు ఒత్తిడి చేస్తున్నాయి. వారి పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం బకాయిలను విడుదల చేయాలి.

## 50 ఏళ్ల తర్వాత ఒక్కచోట కలిసిన పూర్వ విద్యార్థులు



ఒక్కచోట కలిసిన పూర్వవిద్యార్థులు

నిజామాబాద్ అర్బన్, మే 11 (ఆంధ్రజ్యోతి): ఎప్పుడో 50 ఏళ్ల క్రితం చదువుకున్న పూర్వవిద్యార్థులంతా మళ్లీ ఒక్కచోట కలిసి సందడి చేశారు. ఈ స్వర్ణోత్సవ వేడుకలకు నగరంలోని మానిక్‌భవన్ పాఠశాల వేదికైంది. 1975-76లో నగరంలోని శివాజీనగర్‌లోగల మానిక్‌భవన్ పాఠశాలలో 10వ తరగతి చదివిన విద్యార్థులంతా ఆదివారం పూర్వవిద్యార్థుల స్వర్ణోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. 50 ఏళ్ల తర్వాత స్నేహితులంతా ఒక్కచోట కలవడంతో అక్కడ పండుగ వాతావరణం నెలకొంది. తమ కుటుంబ వివరాలను యోగక్షేమాలను పరస్పరం పంచుకుంటూ పూర్వవిద్యార్థులంతా సందడి చేశారు.

## ప్రజలను చైతన్యవంతం చేసే పాటలు రాయాలి

నిజామాబాద్ కల్చరల్, మే 11 (ఆంధ్రజ్యోతి): ప్రజలు పడుతున్న కష్టాలు కార్మికులు పోరాటాలను తెలియజేస్తూ ప్రజలను చైతన్యవంతం చేసే పాటలు రాయాలని సీపీఐ(ఎంఎల్) జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ అన్నారు. ఆదివారం కోటగల్లిలోని ఎన్ఆర్ భవన్ కార్యాలయంలో అరుణోదయ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కళాకారులు పాటలు రాసేవారు ఎప్పటికప్పుడు ప్రజల స్థితిగతులను అనుగుణంగా పాటలు రాసి పాడాలని అన్నారు. రాజకీయ పార్టీలు అనేక హామీలు ఇస్తూ ప్రజలను మోసగిస్తున్నారని దానిని పసిగట్టి కళాకారులు కళారూపంలో అనేక పాటలు రాసి పాడి ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా అరుణోదయ కళాకారుల అడహక్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కన్వీనర్‌గా గంగాధర్, కమిటీ సభ్యులుగా మురళి, రమేష్, చరణ్, రాజన్న, గంగాధర్‌లు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో పీవోడబ్ల్యు జిల్లా అధ్యక్షులు గోదావరి, ప్రధాన కార్యదర్శి సంధ్య, గంగాధర్, సీతారాంకుమార్, రాజన్న, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమాన్ని ప్రారంభించిన అర్బన్ ఎమ్మెల్యే

నిజామాబాద్ కల్చరల్, మే 11 (ఆంధ్రజ్యోతి): నగరంలోని ఆర్యవైశ్య పట్టణ సంఘం వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన సువిద ఆశ్రమం, దుకాణాల సముదాయాలను ఆదివారం అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ప్రారంభించారు. నగరంలోని పద్మనగర్ రోడ్‌లోగల సువిద ఆశ్రమం, నూతన దుకాణా సముదాయాలను పట్టణ ఆర్యవైశ్య కమిటీ ప్రతినిధులతో కలిసి పూజలు ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య పట్టణ సంఘ అధ్యక్షుడు కొండ వీరశేఖర్‌గుప్త, సంపత్‌కుమార్, వెంకటేశ్, మామిడి రాజేందర్, రాజా ప్రతాప్, ఇల్లెందుల ప్రభాకర్, సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## సమ్మర్ క్యాంప్‌లతో విద్యార్థులకు మేలు

ధర్పల్లి, మే 11 (ఆంధ్రజ్యోతి): సమ్మర్ క్యాంప్‌లతో విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని ఎంఈవో రమేష్ అన్నారు. మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్‌ను ఆయన ఆదివారం తనిఖీ చేశారు. క్యాంప్‌లో 70 మంది విద్యార్థులు ప్రతిరోజు హాజరవుతున్నారని మండల కేంద్రంతో పాటు ఇతర గ్రామాల నుంచి విద్యార్థులు ఈ క్యాంప్‌కు వస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈనెల 24 వరకు ఈ క్యాంప్ కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంఐఎస్ కోఆర్డినేటర్ చిన్నారెడ్డి, సీఆర్‌పీలు రవికుమార్, మెడిటేషన్ ఇన్‌స్పెక్టర్ బ్రహ్మకుమారి, రేణుక, కార్యదర్శి శ్రీనివాస్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

ఇందల్వాయి, మే 11 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో గాయమై ఆపదలో ఉన్న వ్యక్తిని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆదుకున్నారు. తన కాన్వాయ్‌లో హైదరాబాద్ నుంచి నిజామాబాద్ వస్తుండగా మండలంలోని చంద్రయాన్‌పల్లి వద్ద రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలై పడి ఉండటంతో గమనించిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి తన కాన్వాయిని ఆపి క్షతగాత్రుని దగ్గరకు వెళ్లి వెంటనే 108ను పిలిపించి చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంలో ఉన్న వ్యక్తిని సరైన సమయంలో ఎమ్మెల్యే ఆదుకొని తన మానవత్వాన్ని చాటుకున్నారు.

## ఎప్‌సెట్‌లో తొలి ప్రయత్నంలోనే కాకతీయకు రాష్ట్రస్థాయి ర్యాంకులు



అనాస్ అలీ | సంకీర్త్ | వేదాక్షర్ | భవ్యశ్రీ | లోకేష్ | వైష్ణవి



రిషిక్ | నికేతన్

నిజామాబాద్ అర్బన్, మే 11 (ఆంధ్రజ్యోతి): అగ్రికల్చర్, ఇంజనీ రింగ్ విభాగాలలో ప్రవేశాల కోసం నిర్వహించిన ఎప్‌సెట్ ఫలితాలను ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లో విడుదల చేయగా జిల్లా కేంద్రంలోని కాకతీయ విద్యాసంస్థల విద్యార్థులు తొలిప్రయత్నంలోనే రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి అత్యుత్తమ ర్యాంకులతో సత్తా చాటారు. విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు మార్చి 2025 ఇంటర్ పరీక్షలను కళాశాల ద్వారా రాసిన విద్యార్థులేనని రాష్ట్రస్థాయి ర్యాంకులు ఇంటర్ తో పాటు డైరెక్ట్‌గా తొలిప్రయత్నంలోనే సాధించినట్లు విద్యాసంస్థల చైర్‌పర్సన్ విజయలక్ష్మి తెలిపారు. లాంగ్‌టర్మ్ కోచింగ్ ద్వారా వచ్చిన ర్యాంకులు కావని వేరే బ్రాంచ్‌లలో వేరే ప్రాంతాలలో వేరే రాష్ట్రాలలో వచ్చిన ర్యాంకులు కావని ఆమె తెలిపారు. ఇటీవల మార్చిలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాసిన వెంటనే తొలిప్రయత్నంలోనే తమ విద్యార్థులు ఎప్‌సెట్ రాసి ఈ ఫలితాలు సాధించినట్లు ఆమె తెలిపారు. విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు అనాస్ అలీ 1766 ర్యాంకు, ఎం.సంకీర్త్ 2398 ర్యాంకు, జి.వేదాక్షర్ 2881వ ర్యాంకు, భవ్యశ్రీ 3310 ర్యాంకు, ఎం.లోకేష్ 3671వ ర్యాంకు, ఏ.వైష్ణవి 4172వ ర్యాంకు, జి.రిషిక్ 5932వ ర్యాంకు. వి.నికేతన్ 6293వ ర్యాంకు సాధించినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాలలో జరిగిన కార్యక్రమంలో అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు రజినీకాంత్, రామోజీరావు, తేజస్విని, ప్రిన్సిపాళ్లు సందీప్, రణదీష్‌శర్మ, శ్యామ్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎప్‌సెట్ ఫలితాలలో నారాయణ విద్యార్థుల ప్రతిభ



రియా

నిజామాబాద్ అర్బన్, మే 11 (ఆంధ్రజ్యోతి): ఎప్‌సెట్-2025 ఫలితాల్లో నగరంలోని నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థిని పంచమహల్కర్ రియా 319వ ర్యాంకు సాధించినట్లు నిజామాబాద్ ఏజీఎం లక్ష్మారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ రవిగౌడ్‌లు తెలిపారు. ఆదివారం విడుదలైన ఫలితాలలో ఇంజనీరింగ్ విభాగంలో రియా 319వ ర్యాంకు, అగ్రికల్చర్ విభాగంలో వేములపల్లి హర్షిత్ 1314వ ర్యాంకు, తుమ్మల నిహార్ 2553, అంబాటి శర్వాని 3029, మాధవి నాగశ్రావ్య 4273, లవంగ వైష్ణవి 5082, గొల్ల సాహిత్య 5429, కత్తి నిఖిల్ 8432, ఆకుల సుహాస్ 8537 ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. ఇటీవల విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాలలోనూ అత్యధిక పర్సంటేజ్ సాధించి నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తాచాటారని వారు తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాలలో బైపీసీలో రాష్ట్ర స్థాయి మార్కులు, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లోనూ రాష్ట్ర స్థాయి మార్కులు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏవో శేఖర్, జీఎం కాట్రగడ్డ శ్రీనివాస్‌రావు, కోర్డీన్ వీరాంజనేయ ప్రసాద్ పాల్గొన్నారు.

### వెక్టర్ విద్యార్థుల ప్రతిభ..

ఎప్‌సెట్-2025 ఫలితాల్లో నగరంలోని వెక్టర్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. కళాశాలకు చెందిన విద్యార్థులు శ్రీవర్షిణి 1316వ ర్యాంకు (అగ్రికల్చర్), మామిడి నిశాంత్ 1737 ర్యాంకు (ఇంజనీరింగ్), చంద్రవదన్‌రెడ్డి 2532వ ర్యాంకు (ఇంజనీరింగ్), వినాయక్ జోషి 2660 ర్యాంకు (ఇంజనీరింగ్), అర్జుల్ వెన్నెల 3554వ ర్యాంకు (ఇంజనీరింగ్) సాధించినట్లు విద్యాసంస్థల చైర్మన్ మధుసూదన్ జోషి తెలిపారు. కళాశాలకు చెందిన విద్యార్థులు 36 మంది 20వేలలోపు ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు సంతోష్, గజానంద్, కార్తిక్, పాల్గొన్నారు.

## ఇతర బ్రాంచుల ర్యాంకులతో ప్రచారాలు

- ఎప్‌సెట్ ర్యాంకులు మోసపూరితం
- తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లాల్‌సింగ్

నిజామాబాద్ అర్బన్, మే 11 (ఆంధ్రజ్యోతి): అగ్రికల్చర్, ఇంజనీరింగ్ ప్రవేశాల కోసం నిర్వహించిన ఎప్‌సెట్ ఫలితాలలో జిల్లాలోని కొన్ని ప్రైవేటు కళాశాలలు ఇతర బ్రాంచ్‌లలో వచ్చిన ర్యాంకులను తమవే అంటూ ప్రచారం చేసుకుంటూ విద్యార్థులను, తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లాల్‌సింగ్ అన్నారు. ఈ మేరకు ఎప్‌సెట్ ఫలితాలపై జిల్లాలోని కొన్ని కార్పొరేట్, ప్రైవేటు కళాశాలలు విడుదల చేసిన ర్యాంకులన్నీ మోసపూరితం అని ఒక ప్రకటనలో తెలిపారు. ఎక్కడో వచ్చిన ర్యాంకులను నిజామాబాద్‌లోనే వచ్చినట్లు వేరే బ్రాంచ్‌లలో, వేరే రాష్ట్రాలలో, వేరే జిల్లాల్లో చదివిన విద్యార్థులను ఇక్కడ చదివినట్లు చూపిస్తూ మంచి మార్కులు, ర్యాంకులు రాగానే తమ విద్యార్థి అంటూ ప్రచారం చేసుకుంటున్నారని అన్నారు. కేవలం అప్లికేషన్ ఫార్వర్డ్ చేసి అక్కడే చదివించి కేవలం పరీక్షల సమయంలోనే ఇక్కడికి ఫార్వర్డ్ చేసి ఇక్కడి విద్యార్థులను తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని అన్నారు. ఇంటర్ ఎక్కడో చదివి లాంగ్‌టర్మ్ కోచింగ్‌లు తీసుకొని ఎప్‌సెట్, జేఈఈ మెయిన్స్ జేఈఈ అడ్వాన్స్‌డ్, నీట్ ఫలితాల్లో ర్యాంకులు రాగానే తమ విద్యార్థే అంటూ జిల్లాలోని కొన్ని ప్రైవేటు కళాశాలలు ప్రచారం చేసుకుంటూ ఇక్కడ అడ్మిషన్లను దండుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆయన అన్నారు. ఇంత జరుగుతున్నా ఇంటర్మీడియెట్ విద్యాశాఖ అధికారులు ప్రైవేటు కళాశాలలపై చర్యలు తీసుకునేందుకు వెనకాడుతున్నారని ఇప్పటికైనా మోసపూరిత ప్రకటనలతో ఇతర రాష్ట్రాల్లో, ఇతర జిల్లాల్లో, ఇతర బ్రాంచ్‌లలో వచ్చిన మార్కులు, ర్యాంకులను జిల్లాలో ప్రచారం చేసుకుంటున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి : ఎంపీ

డిచ్‌పల్లి, మే 11 (ఆంధ్రజ్యోతి): త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ నాయకులు, కార్యకర్తలు సత్తా చాటాలని ఎంపీ ధర్మపురి అర్వింద్ పిలుపునిచ్చారు. ఆదివారం మధ్యాహ్నం మండలంలోని సుద్దులం గ్రామానికి చెందిన బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు 25 మంది పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్‌కుమార్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఆయన కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేసి అన్ని గ్రామాల్లో కాషాయ జెండాలను ఎగరవేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా బీఆర్ఎస్ కళాకారుల సంఘం అధ్యక్షుడు నారాయణరెడ్డి బీఆర్ఎస్‌ను వీడి బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు చంద్రకాంత్, సురేష్, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మండలంలో మదర్స్‌డే వేడుకలు

మోపాల్, మే 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం మదర్స్‌డేను ఘనంగా జరుపుకున్నారు. వివిధ చెట్ల ఆకులతో అమ్మకు వందనం అని మదర్స్‌డే శుభాకాంక్షలు తెలుపుతూ అమ్మ చూపిన అడుగుజాడల్లో నడుచుకోవాలని పిల్లలు ఒకరినొకరు తెలుపుకున్నారు. ఈ మదర్స్‌డే ఉత్సవాన్ని మండలంలోని ఆయా గ్రామాల్లో విద్యార్థులు ఘనంగా నిర్వహించుకున్నారు. తల్లులకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్వీట్లను పంచిపెట్టారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

మోపాల్, మే 11 (ఆంధ్రజ్యోతి): 51వ వసంతాలు వెనకకు వెళ్లి తమ జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆనందోత్సవాలతో సాగింది. ఆదివారం బోర్గాం(పి) గ్రామ సమీపంలో ఉన్న భూంరెడ్డి ఫంక్షన్‌హాల్‌లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఖలీల్‌వాడి 1973-74 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా సాగింది. నాటి ఉపాధ్యాయులు తమకు బోధించిన విషయాలను స్నేహితులు ఒకరికొకరు చర్చించుకుంటూ గడిపారు. విద్యార్థులు ఖలీల్‌వాడి పాఠశాలలో చేసిన అల్లరి పనులను జ్ఞాపకం తెచ్చుకున్నారు. సాయంత్రం వేళలో ఖలీల్‌వాడిలో నిర్వహించే ఎగ్జిబిషన్, సర్కస్‌లో చేసిన సందడిని గుర్తు చేసుకున్నారు. ఉపాధ్యాయులు నాడు తమకు బోధించిన పాఠాలను నేర్చుకున్న విషయాలను తమ పిల్లలకు చెప్పుకున్నారు. ఒకరి కుటుంబాలను మరొకరు పరిచయం చేసుకుంటూ ఆటపాటలతో సందడి చేశారు. అప్పటి ఉపాధ్యాయులైన జి.వెంకటేశ్వర్, జి.గంగారెడ్డిలను పూర్వవిద్యార్థులు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల కన్వీనర్ భూంరెడ్డి మాట్లాడుతూ ఖలీల్‌వాడి పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ఎంతో ఉన్నత స్థితిని అందుకున్నారని అన్నారు. కిషన్‌రావు హైకోర్టులో న్యాయవాదిగా పనిచేస్తున్నారు. లింగన్న ఇరిగేషన్ శాఖలో ఉన్నతమైన స్థాయిలో కొనసాగారని అన్నారు. రాంప్రసాద్ ఎస్సైగా రిటైర్డ్ అయ్యారని, అనంత్‌రావు ఆర్అండ్‌బీ శాఖలో ఉన్నతమైన స్థాయిలో ఉండి రిటైర్డ్ అయ్యారు. చిట్టిసాయరెడ్డి మాజీ సర్పంచ్‌గా కొనసాగారు. మిగతా పూర్వవిద్యార్థులు వివిధ రంగాల్లో స్థిరపడి ఉన్నారు. అప్పుడు 60 మంది విద్యార్థులు ఉండగా కొంత మంది మరణించారని ప్రస్తుతం 35 మంది విద్యార్థులము ఈ వేదికపై కలవడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న ఎస్ఆర్ యాజమాన్యం

## ఎప్‌సెట్‌లో సత్తాచాటిన ఎస్ఆర్ విద్యార్థులు

నిజామాబాద్ అర్బన్, మే 11 (ఆంధ్రజ్యోతి): ఎప్‌సెట్ ఫలితాలలో నగరంలోని ఎస్ఆర్ విద్యాసంస్థల విద్యార్థులు సత్తా చాటారు. ఆదివారం విడుదలైన ఎప్‌సెట్ ఫలితాలలో నిజామాబాద్ ఎస్ఆర్ కళాశాల విద్యార్థి రాథోడ్ కార్తిక్ 572వ ర్యాంకు (అగ్రికల్చర్), కె.విష్ణువర్ధన్ 689వ ర్యాంకు (అగ్రికల్చర్), అతీఫ్ అఫ్నాన్ 1305వ ర్యాంకు 9అగ్రికల్చర్), ఎం.తేజస్విని 1914వ ర్యాంకు (అగ్రికల్చర్), జి.సిరి 2117వ ర్యాంకు (అగ్రికల్చర్), రాజశ్రీ 2175వ ర్యాంకు (అగ్రికల్చర్), ఎం.శ్రీరిత్విక్ 2539వ ర్యాంకు (ఇంజనీరింగ్), ఆర్.అనుష్క 2596వ ర్యాంకు (ఇంజనీరింగ్), ఏ.రిషికేష్ 2834వ ర్యాంకు (ఇంజనీరింగ్), దేవ్‌పటేల్ 2968వ ర్యాంకు (ఇంజనీరింగ్), సాయిచరణ్ 3798వ ర్యాంకు (ఇంజనీరింగ్), ఆర్.శ్రీకాంత్ 4031వ ర్యాంకు (అగ్రికల్చర్) ర్యాంకులు సాధించడంతో పాటు 15 మంది 5వేల లోపు, 41 మంది 10వేలలోపు ర్యాంకులు సాధించినట్లు తెలంగాణ, ఏపి డీజీఎం గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. గత 11 సంవత్సరాల నుంచి ప్రారంభించిన ప్రథమ సంవత్సరం నుంచి నేటి వరకు యదావిధిగా జిల్లా, రాష్ట్రస్థాయి ర్యాంకులతో ఎస్ఆర్ విద్యార్థులు ప్రతిభకనబరుస్తున్నారని అన్నారు. ఎగ్జామినేషన్ సిస్టమ్, అనుభవజ్ఞులైన అధ్యాపకుల కృషి వల్లే ఈ ఫలితాలు సాధిస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో నీట్ ఫలితాలలో ఎంబీబీఎస్ సీట్లు సాధిస్తామన్నారు. జోనల్ ఇన్‌చార్జి శ్రీకాంత్ మాట్లాడుతూ.. ఎస్ఆర్ నిజామాబాద్ విద్యాసంస్థల్లో అత్యంత అనుభవజ్ఞులైన అధ్యాపకులతో బోధన, ఎప్‌సెట్, జేఈఈ మెయిన్స్ జేఈఈ అడ్వాన్స్‌డ్, నీట్‌కు కోచింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు హన్మంత్‌రావు, శ్రీధర్‌రెడ్డి, ఆగేందర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, మురళీధర్, నర్సింహారెడ్డి, అకౌంట్ ఆఫీసర్ రమేష్‌రెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## చికెన్ ధరలు

| రకం | లైవ్ | విత్‌స్కిన్ | స్కిన్‌లెస్ |
|---|---|---|---|
| సుగుణ (కిలో) | రూ.130 | రూ.240 | రూ. 260 |
| వెన్‌కాబ్(కిలో) | రూ.140 | రూ.250 | రూ. 270 |

## బంగారం ధరలు

| బిస్కెట్ (10 గ్రా.) | ఆర్నమెంట్(10 గ్రా.) | వెండి(10 గ్రా.) |
|---|---|---|
| రూ.97,900 | రూ.93,500 | రూ.1015 |

## సినిమా గైడ్ నిజామాబాద్

**పీవీఆర్ మల్టీప్లెక్స్.. వేణుమాల్**

స్క్రీన్-1 : సింగిల్ (10.55, 1.40, 4.40, 7.25, 10.10)
స్క్రీన్-2 : తుదురం (11.20)
: శుభం (2.40, 5.20, 8.00, 10.40)
స్క్రీన్-3 : రైడ్-2 (హిందీ) (10.50, 1.45)
: హిట్-3 (4.45, 10.25)
: షిన్ చాన్ అవర్ డైనోసర్ డైరీ (తెలుగు) (8.00)
స్క్రీన్-4 : జగదేకవీరుడు అతిలోక సుందరి (11.15, 2.25)
: బ్లైండ్ స్పాట్ (5.35)
: రైడ్-2 (హిందీ) (7.45, 10.45)

**ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..**

స్క్రీన్-1: సింగిల్ (11.00, 4.40)
: హిట్-3 (1.30, 7.30)
: జగదేకవీరుడు అతిలోక సుందరి (10.30)
స్క్రీన్-2 : సింగిల్ (1.30, 7.30, 10.30)
: శుభం (4.40)
స్క్రీన్-3 : జగదేకవీరుడు అతిలోక సుందరి (11.00, 4.30)
:శుభం (1.40, 7.20, 10.20)

లలితామహాల్ : శుభం (11.15, 2.15, 6.15, 9.15)
దేవి : సింగిల్ (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్ : జగదేకవీరుడు అతిలోక సుందరి (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్ : హిట్-3 (11.15, 2.15, 6.15, 9.15)

- నిజామాబాద్ అర్బన్